RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :278 మంగళవారం ఫిబ్రవరి 03, 2026, పేజీలు -20 వెల :5/-

## మేడారం జాతర విజయవంతం



- ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక
- మంత్రి సీతక్క వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మేడారం సమక్క - సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ - మిగతా 2లో

## చీరల గురించి కాదు బడ్జెట్ పై చర్చించండి

### సోషల్ మీడియా వార్తల పై నిర్మలమ్మ అసహనం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ - మిగతా 2లో

## కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

- కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలువడాన్ని నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్ రెడ్డి - మిగతా 2లో



## మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

మంత్రి అడ్లూరి సంచలన వ్యాఖ్యలు

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసు పై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను - మిగతా 2లో

## సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

- చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా
- కెసిఆర్ విచారణ తరవాత ప్కటన పై హరీష్ రావు అభ్యంతరం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ - మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ



## కులం కాదు..గుణం చూసి ఓటేయండి

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి

## గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు

ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. - మిగతా 2లో



## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం

- 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయిం చినట్లు వెల్లడి
- రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి

వివరాలు 12లో


## బలూచీ ఆత్మాహుతి దాడిలో 50 మంది మృతి

ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు పాల్గొన్నట్లు గుర్తింపు



## రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

### విచారణ చేపడతామన్న ఆర్ఎంవో




తెలంగాణ పత్రిక ప్రతినిధి: యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వికటించి చిన్నారి మృతి చెందింది. ఈ ఘటన కామారెడ్డిలో చోటుచేసుకున్నది. చిన్నారి మృతి ఘటన పై విచారణ చేపడుతామని ఆర్ ఎం వో సంతోష్ తెలిపారు. ఉదయం - మిగతా 2లో

## మేడారం జాతర విజయవంతం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారన్న ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

## రేబిస్ వ్యాక్సిన్ వికటించి పాప మృతి

-మొదటిపేజీ తరువాయి

రెండు డోస్‌లు వేసినప్పుడు పాప బాగానే ఉన్నదని, మూడో డోస్ వేసినప్పుడు కూడా బాగానే ఉన్నదని తెలిపారు. విచారణ తరువాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన అర్చన–రమేశ్ దంపతులు కామారెడ్డిలోని అయ్యప్ప నగర్‌కాలనీలో నివాసముంటున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. జనవరి 25న ఇంటి ఎదుట ఆడుకుంటుండగా రెండున్నరేండ్ల క్రితిక్ సారాను కుక్క కరిచింది. కుటుంబ సభ్యులు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించగా, ఇంజెక్షన్ ఇచ్చారు. ఆదివారం మూడో డోస్ ఇప్పించడానికి చిన్నారిని జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. డోస్ తీసుకోగానే చిన్నారి అపస్మారక స్థితికి చేరగా, వెంటనే ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే చిన్నారి మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. దవాఖానలోని ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబీకులకు నచ్చజెప్పినా వినిపించుకోకుండా సుమారు రెండున్నర గంటలపాటు ఆందోళన చేశారు.

## కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

-మొదటిపేజీ తరువాయి

గ్రామగ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు తమ అధినేతకు మద్దతుగా కదం తొక్కారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామగ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్‌లకు, ప్రతి పట్టణంలో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో. తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

## మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

-మొదటిపేజీ తరువాయి

మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో చేరికలు ఉంటాయని కేసీఆర్ అనడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్.. పదేళ్లలో కాంగ్రెస్ నేతలపై పెట్టిన అక్రమ కేసులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.

# చీరల గురించి కాదు..బడ్జెట్ పై చర్చించండి

-మొదటిపేజీ తరువాయి

దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

# బలూచీ ఆత్మాహుతి దాడిలో 50 మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేథం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ.. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని.. అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

-మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నొసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రం గా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# కులం కాదు..గుణం చూసి ఓటేయండి

-మొదటిపేజీ తరువాయి

మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండి పడ్డారు. హిందూ దేవాలయాల పై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# నిండుతుది అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ: 27.01.2026 నాడు కలీల్పూర్ గ్రామం నందు పట్టపగలు జరిగిన ఇంటి చోరీకి పాల్పడిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జహీరాబాద్ రురల్ సీఐ జక్కుల హన్మంతు తెలిపినారు తేదీ 27.01.2026 నాడు కలీల్పూర్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి మరియు సూరప్పలకు చెందిన ఇంట్లో నిందుతుడు బంగారు ఆభరణాలు మరియు కొంత మొత్తం నగదు దొంగలించుకొని పారిపోయినట్లు పిర్యాదు రాగ హద్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినది. జహీరాబాద్ రురల్ సీఐ జక్కుల హన్మంతు ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, దోమ సుజిత్, హద్నూర్ పీఎస్ గారు తన సిబ్బందితో కలసి చాక చక్యంగా వ్యవహరించి మూడు రోజులోనే కేసును ఛేదించినారు తేదీ 01.02.2026 నాడు ఉదయం గంగ్వార్ ఎక్స్ రోడ్ దగ్గర ఎస్సై దోమ సుజీత్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక ఆటో డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా నడుపుకొంటూ వచ్చి వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ లను చూసి పారిపోతుండగా అట్టి వ్యక్తిని వెంబడించి పట్టుకొని విచారించగా



తాను చేసిన నేరంను ఒప్పుకున్నాడు అట్టి నేరస్తుని దగ్గర దొంగలించిన రెండున్నర తులాల బంగారంను మరియు 1000/- రూపాయలను దొంగతనానికి ఉపయోగించిన ఆటో ను స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించినారు హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ వారి సిబ్బంది సేవాలాల్ అభినేర్ తమ్మాలి రాజశేఖర్ సాయి కిరణ్ మహేష్ బాబు పాండులకు సీఐ జక్కుల హన్మంతు అభినందించి నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ పత్రిక కీలక పాత్ర

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ పత్రిక 2026 సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ ఎం. రాజు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మలతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో తెలంగాణ పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను నిరంతరం ప్రచురిస్తూ ప్రజల గళంగా తెలంగాణ పత్రిక పనిచేస్తోందన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ముందడుగు వేయడంలో పత్రిక పాత్ర అభినందనీయమని తెలిపారు. ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ మాట్లాడుతూ,సామాన్య ప్రజల కష్టాలను అక్షరాల రూపంలో ప్రతిబింబిస్తూ తెలంగాణ పత్రిక విశ్వసనీయతను నిలబెట్టుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాకమ సుమన్, కునబొయిన రఘు, అంతటి



శ్రీకాంత్, మామిడి శ్రీను మాజీ ఎంపీటీసీలు ఒగ్గు నర్సయ్య, కోహెడ భాస్కర్, ప్రెస్ మండల అధ్యక్షుడు మారుపాక అనిల్, నాయకులు నార్ల రామ్ కిషన్, ఈదుల రవీందర్ రెడ్డి, తూకుంట్ల మోహన్ రెడ్డి, మామిడి హరీష్, రాజు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# యువత క్రీడలు ఆడడం వలన వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది



- క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి....
- కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02/02/26

ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై,రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు క్రీడాకారులకు కబడ్డీ టోర్నమెంట్ జెర్సీలను అందజేశారు. గ్రామస్తులు, క్రీడాకారులు శాలువా తో ఘనంగా సత్కరించారు. గ్రామాల ప్రజలకు శ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవర మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి క్రీడా



పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు. గత కేసీఆర్ గారి ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి,మోనేష్, చక్రధర్ రెడ్డి, శేఖర్ నాయుడు, శ్రీరాములు, నరేష్, తిమ్మప్ప, నరసింహులు, గోవిందు, అంజి, కృష్ణ, రవి,రాజు,మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి వేగవంతం కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు





- ఆదివారం అశ్వారావుపేట మున్సిపాలిటీ ని పర్యటించిన మంత్రి కొండా సురేఖ

అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి2, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. అశ్వారావు పేట లోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిపిఎం పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందన్నారు. రైతులు, మహిళలు, పేదలు, యువత సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు మరింత మెరుగు పడాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావు పేట సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. నూతన మున్సిపాలిటీ పరిధిలో రహదారుల అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు, తాగునీటి సమస్యల పరిష్కారం, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సంకల్పించారు.

# మున్సిపల్ లో బిజెపి ఇంటింటికి ప్రచారం

చండూర్ ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక



చండూరు మున్సిపల్ కేంద్రంలో 1వ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి పందుల లింగమ్మ సత్యం గౌడ్, ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి పనులకు వార్డు లో గడప గడప కు వెళ్లి ఓటర్ల కు తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ తోనే సాధ్యం అన్నారు. వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు. రాజకీయాల్లో పూర్తి అనుభవం ఉన్న వ్యక్తులమని , ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ఒకటో వార్డు ప్రజలకు తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు మహిళలు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచారానికి శ్రీకారం చుట్టిన కోడి సుష్మ వెంకన్న



చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

చండూర్ మున్సిపాలిటీ లోని 7వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా బరిలోకి దిగిన వార్డు అభ్యర్థి కోడి సుష్మ వెంకన్న, నేడు తన ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. ఏ కార్యం మొదలుపెట్టినా దైవ ఆశీస్సులు ముఖ్యమని భావించి, ముందుగా స్థానిక ఉమామహేశ్వరం మరియు శివాలయం దేవాల యాలలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవుని ఆశీస్సులు తీసుకొని, కార్యకర్తలు మరియు అభిమానుల నడుమ 7వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కోడి సుష్మ వెంకన్న మాట్లాడు తూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, వార్డు సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తనను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి గిరిబాబు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల పైన. పి ఓ ఎస్ మరియు ఏపీఓఎస్ కు శిక్షణ కార్యక్రమం




తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 2 బోధన్ మండలం:

ఈ రోజు బోధన్ పట్టణము లోని లైన్స్ హాల్ నందు జరుగబోయే మునిసిపల్ ఎన్నికలను సమర్థ వంతముగా నిర్వహించుటకు ఎన్నికల అధికారులు ఆయునటు వంటి పి ఓ ఎస్, మరియు ఏ పీ ఓ ఎస్, కు శిక్షణ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ ల చేత ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా జిల్లా అదనపు కలెక్టర్అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో హాజరైనారు. మునిసిపల్ ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి అశోక్ , మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మాస్టర్ ట్రైనర్లు, మునిసిపల్ సిబ్బంది, ఎన్నికల విధులు నిర్వహించుటకు కేటాయించబడిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం నూతన జాబు కార్డుల పంపిణీ

తెలంగాణ పత్రిక, దమ్మపేట/ఫిబ్రవరి 02



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీజీ రామ్‌జీ) నూతన జాబ్ కార్డులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కళ్ళెం సంజీవరెడ్డి పాలకవర్గ సభ్యులతో కలిసి పంచాయతీ పరిధిలో గల లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బద్దె వెంకటలీల రాంబాబు, లబ్ధిదారులు, సిబ్బంది గొల్లపల్లి వెంకటేశు, గొర్రెపాటి బసవయ్య, నాగు, కుప్పాల విజయ్, మహాదేవ సాయి మరియు అన్నవరపు నాగేంద్రరావు తదితరులు ఉన్నారు.

## 14వ వార్డు ఓటర్ల వ్యక్తిగత పనుల్లో భాగస్వామ్యమైన ఎమ్మెల్యే జారె

– వినూత్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన



అశ్వారావుపేట ఆర్ సి , ఫిబ్రవరి 2, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాంద్రకోట ఉదయ్ కుమార్ గెలుపు కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె వార్డు ప్రజలు నిత్యం చేసే పనుల్లో పాల్గొంటూ వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. ప్రజల సమస్యలు, అవసరాల ను దగ్గరగా తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల జీవితంలో భాగస్వామ్యమై నిర్వహించిన ఈ వినూత్న ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ కౌన్సిలర్ అభ్యర్థి కాంద్రకోట ఉదయ్ కుమార్ని ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జారె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల నమ్మకమే మూలధన- సేవే లక్ష్య- అభివృద్ధే మార్గం

– అశ్వారావుపేటలో జూపల్లి రమేష్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపు



అశ్వారావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 2, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజల నమ్మకాన్ని మూలధనంగా చేసుకొని సేవే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకత్వంగా జూపల్లి రమేష్ అశ్వారావుపేటలో ప్రజల మన్ననలు పొందుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేటకు స్పష్టమైన అభివృద్ధి దిశను చూపించే సమర్థమైన ప్రజానాయకత్వం ఇప్పుడు అవసరమని తెలిపారు. పట్టణంలోని ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. జూపల్లి రమేష్ నాయ కత్వంలో పారదర్శక పాలనను అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు అందేలా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని చెప్పారు. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారానే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, అభివృద్ధిలో ప్రతి వర్గానికీ భాగస్వామ్యం కల్పిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట భవిష్యత్తు, పట్టణ గౌరవం, అభివృద్ధి ప్రజల ఓటుతోనే నిర్ణయమవుతాయని పేర్కొన్నారు. హస్తం గుర్తు పై ఓటు వేసి అభివృద్ధి దిశగా కలిసి నడవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జూపల్లి రమేష్ కి మద్దతుగా నినాదాలు చేస్తూ ఎన్నికల వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు.

## పాత వర్ని గ్రామంలో పశు వైద్య శిబిరం

తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 2 వర్ని మండలం:



వర్ని మండలం పాత వర్ని గ్రామంలోనీ జాతీయ సేవ పథకంలో భాగంగా పశువైద్య శిబిరాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా,గ్రామ సర్పంచ్ ఆనంద్ హాజరైనారు. అనంతరం. ( ఏఎంసి) చైర్మన్ సురేష్ బాబా రిబ్బన్ కట్ చేసి అధికారికంగా మెగా పశువైద్య శిబిరాని ప్రారంభించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు అవసరమైన ఉచిత వైద్య సేవలు అందించడం ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ శిబిరానికి జగిత్యాల జిల్లా కొరుట్లలోని పి.వి. నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ నిపుణుల బృందం విశ్వ విద్యాలయం, పశువైద్య కళాశాలకు చెందిన నిపుణులైన కోరుట్ల డాక్టర్ల పశు వులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరములో ముఖ్యమైన చికిత్సలో గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చికిత్స ,చూడి పశువుల నిర్ధారణ పరీక్షలు, వివిధ రకముల శస్త్ర చికిత్సలు ,నట్టల నివారణ, (దూడలకు) మందులు, వంటి చికిత్సలు.శిబిరంలో అందించి, రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత వర్ని సర్పంచ్ ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్, సురేష్ బాబా, స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా పశు వైద్యుల బృందం, విశ్వవిద్యాలయ పశు వైద్యుల నిపుణుల బృందం, గ్రామ పశు వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం సాధన చేయాలి.. విజయం సాధించాలి





– టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి
-రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి
– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 02, తెలంగాణ పత్రిక

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని.. విజయం సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హావర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





– రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు ను గెలిపించాలి

కోదాడ : ఫిబ్రవరి 02(తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త ను అన్యాయం చేయం అన్నారు. పరస్పర సహాకారం సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. మంత్రి ఉత్తమ్ సహాకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు.కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకుల ను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటుఅభ్యర్థించాలన్నారు. ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ యెర్నేని వెంకట్ రత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించి అండగా నిలుస్తాం

– కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి

కూకట్‌పల్లి ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక)



ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించి వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామని భారతీయ జనతా పార్టీ కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి అన్నారు. కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కార్పొరేట్ బాస్కెట్ బాల్ లీగ్ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రీతంరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేసి క్రీడాకారులకు సకల సౌకర్యాలు అందిస్తోందని చెప్పారు. క్రీడాకారులు దేశవిదేశాల్లో సత్తా చాటి బహుమతులు గెలుచుకుని కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ గల క్రీడాకారులకు అండగా ఉంటూ వారిని ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రీతంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారులు, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

– జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక.



హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721 జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలించి, ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

# ముష్టిబండ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నర్సరీ ప్రారంభం

– గ్రామాభివృద్ధిపై పాలకవర్గం ప్రత్యేక సమావేశం

దమ్మపేట, ఫిబ్రవరి 2, తెలంగాణ పత్రిక.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ ఆరగా) పరిధిలో ముష్టిబండ గ్రామపంచాయతీలో మొక్కల పెంపకం నర్సరీని ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో పచ్చదనం పెంచడమే కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నర్సరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని మొక్కలను నాటారు. గ్రామ పరిధిలో రహదారుల పక్కన, పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో ఈ మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రెయినేజీ వ్యవస్థ వంటి అంశాలను సమీక్షించి



తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా పరిసరాల పరిరక్షణకు ఉపాధి హామీ పథకం కీలకంగా మారిందని సభ్యులు పేర్కొన్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, పచ్చగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి






– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా:– ప్రతినిధి ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల వారిగా పుష్కర ఘాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాసర పుష్కర ఘాట్ వద్దకు పుష్కరాల స్నానాలు ఆచరించే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఆయా మండలాల వారీగా రెవెన్యూ, వివిధ విభాగాల ఇంజనీరింగ్, పోలీసు, విద్యుత్, శాఖల అధికారులు లు వెంటనే పుష్కర ఘాట్ల ప్రాంతాలను సందర్శించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని పుష్కర ఘాట్ ల వద్ద అవసరమైన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. భక్తుల కొరకు దుస్తులు మార్చుకునే గదులు, త్రాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వరకు అవసరమైన రోడ్డు సదుపాయం కల్పించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని వివరించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలలో వంగిన, పాడైన విద్యుత్ స్తంభాలను మార్చాలని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ప్రాంతాలలో, పుష్కర ఘాట్ ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా సంబంధించిన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌంటింగ్.. ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

– నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్రాల పరిశీలన

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:– ప్రతినిధి ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్ట భద్రత మధ్య నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ చేపట్టిన భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, లెక్కింపునకు అవసరమైన సిబ్బందిని ముందుగానే కేటాయించాలని, గదుల్లో సరిపడా టేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సీటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, భోజన వసతి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో లెక్కింపు



ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు బిజెపి బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన చౌదరిగుడ నాయకులు



– ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న చౌదరి గూడ ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు.

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 02.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదర్‌గూడ గ్రామంలో బిఆర్ఎస్, బిజెపికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో భారీగ సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. చౌదరిగుడ ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్‌రాజ్, గ్రామ వార్డు సభ్యులు . మామిళ్ళ సబిత మల్లేష్ యాదవ్, మల్చలం మంజుల జంగారావు, . మాజీ వార్డు సభ్యులు మునగల సంజీవ, మామిళ్ళ మురళి. పల్లె విజయ్ కుమార్ మునగాల ముఖేష్. సంతపురి గణేష్.భరత్. శరత్. సాయి. యాదయ్య. సత్తయ్య. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.చౌదర్ గుడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన ఉప సర్పంచ్ సంతపురి ప్రేమ్‌రాజ్ , అనుచరుల తో కలిసి అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ జడ్పీటీసీ నీరటి తన్వీ రాజు, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. నర్ఖూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా సంతపురి ప్రేమ్‌రాజ్ మాట్లాడు తూ, ప్రభుత్వం అందిస్తున్న



సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో చేరేందుకు కృషి చేయాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, చౌదర్ గూడ సర్పంచ్ లక్ష్మీ లింగం. పార్టీ సీనియర్ నాయకులు శివాజీ, బంగారం కుమార్ , మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస్, తొంట అశోక్, చౌదరిగుడ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దేవేందర్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా



సంగారెడ్డి తెలంగాణ పత్రిక న్యూస్.

2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యాఅభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు 01.02.2026 నుండి 31.03.2026 వరకు. కావున జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి)విద్యార్థిని/విద్యార్థులు ఆన్ లైన్ 5 http://telanganaepass .cgg.gov.in 6 టి. అఖిలేష్ రెడ్డి, ఉప సంచాలకులు గారు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ సంగారెడ్డి జిల్లా ప్రకటనలో తెలిపినారు. ఉప సంచాలకులు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, & సంగారెడ్డి జిల్లా.

## 28,వ వార్డు గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్.



కోదాడ: ఫిబ్రవరి02(తెలంగాణ పత్రిక)

28వ వార్డు అభివృద్ధికై ఆశీర్వదించి హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ సోమవారం వార్డు ప్రతి ఇంటి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 28 వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తోట ధనమూర్తి, కంబాల వీరబాబు, బండ్ల దాసు, కొమ్ము వెంకటేశ్వర్లు, మహేష్ మామిడి పవన్, ఇటుకల నరసింహారావు, చింతల గోపి , నాగమణి ,చింతల వెంకట్, నరసింహ చింతా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి: కంజర్ల రేణుక



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక)

ఈరోజు 13వ డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి కంజర్ల రేణుక మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు. మీ అందరి ఆధారభిమానాలతో మీరు ఇస్తున్న ప్రోత్సహం, సహాయ సహకారాలతో ముందుకు నడుస్తూ మీ అందరి లో ఒకదానిల, మీ మనిషిగా, మీ బిడ్డగా, మీ అక్కాచెల్లి గా ఎల్ల వేళల మీతో ఉంటూ 13 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను అన్నారు.కార్పొరేషన్ ఎలక్షన్స్‌లో రాజకీయాల్లో మార్పులు రావాలంటే కొత్త తరానికి అవకాశం ఇవ్వండి అని అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను సమ్మెను విజయ వంతం చేయండి.



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 02, తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అత్తాపూర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో సోమవారం నాడు ఏ ఐ టి యూ సి నాయకులు ఫిబ్రవరి 12 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి రాజేంద్రనగర్ మండల ఏఐటియుసి అధ్యక్షులు ఈ సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్, ఉపాధ్యక్షులు ఏ.రాజు,శ్రీను,కార్తీక్, రాజ్ కుమార్,పద్మ, సంతోష, పుష్పమ్మ, అమృత, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సేవనే ఊపిరిగా, మీ సమస్యలే నా బాధ్యతగా సేవ చేయుటకు మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి

**- 66 వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్**



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి2(తెలంగాణ పత్రిక)

66 వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్ మాట్లాడుతూ టవర్ సర్కిల్, తిలక్ రోడ్, జాఫ్రీరోడ్, శాస్త్రి రోడ్, అహ్మద్ పుర, వీక్లీ మార్కెట్, ప్రజలను ఉద్దేశించి,ప్రియమైన నా కుటుంబ సభ్యులైన ప్రజలకు, నేను మీ మధ్యలోనే ఉంటూ సంఘ సేవనే నా లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నాను. రేషన్ కార్డులు లేని పేదలకు సహాయం చేయడం,ఇల్లు లేని వారికి ఇంటి కల నెరవేర్చేందుకు పోరాడడం, మురికి కాలువలు, ప్రజా సమస్యలపై అధికారుల దగ్గర వరకు వెళ్లిమీ గొంతుగా నిలబడత అని,నేను ఎప్పుడూ మీకు దూరంగా లేను,మీ కష్టాల్లో మీతోనే ఉన్నాను,మీ ఆనందాల్లో భాగమయ్యాను,ఇప్పుడు అదే సేవా భావంతో, మీకు ఒక మంచినాయకుడిగా మరింత బలంగా సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.మీ ఆశీస్సులు, మద్దతు ఉంటే మీ సేవను ఇంకా నిబద్ధతతో, నిజాయితీతో చేస్తానని మాట ఇస్తున్నాను అన్నారు.మన డివిజన్ అభివృధే లక్ష్యంగా, ప్రజా సేవనే ఊపిరిగా, మీ సమస్యలే నా బాధ్యతగా సేవ చేయుటకు మీ ముందుకు వస్తున్నాను అన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు రైకోడ్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మహమ్మదాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత సభ



(తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్: ఫిబ్రవరి2న్యూస్)

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాయికోడ్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మహమ్మదాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాసిత అవగాహనపై కళాకారులచే మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై మరియు పొదుపులపై మెజీషియన్ ఎం తేజ కుమార్ డప్పు ప్లేయర్ ఎం వేణు గ్రామస్తులకు,మహిళలకు,మరియు రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటేల్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ బ్యాంకు అధికారులు ఫీల్డ్ ఆఫీసర్ చరణ్, బ్యాంకు మిత్ర దుర్గయ్య, పెద్దలు బీమన్న మడయ్య స్వామి ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, రాజేందర్ ఇందూర్ అంజయ్య శంకర్ లక్ష్మయ్య ప్రవీణ్ రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..





- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి కావాల్సిందే..
- అతి త్వరలో మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్ళ ప్రారంభం..
- చెరువులు, కుంటలు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపండి..
- రెండు ఎకరాల్లో స్లాటర్ హౌస్..
- జిహెచ్ఎంసి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

అమీన్పూర్, పటాన్చెరు బల్దియా సర్కిల్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్చెరు అమీన్పూర్ సర్కిల్ల పరిధిలోని డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతి నివేదికలపై చర్చించారు. ప్రధానంగా మినీ ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, ఇండోర్ స్టేడియం, అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో నిర్మిస్తున్న వార్డు కార్యాలయాన్ని ప్రత్యేకతను పూర్తి చేయాలన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలోగల వివేకానంద స్టేడియం అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 27 కోట్ల రూపాయలు మంజూరు చేశాయని.. పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో స్లాటర్ హౌస్ (పశు వదశాల) నిర్మించబోతున్నట్లు తెలిపారు. 10 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో..ఆధునిక వసతులతో.. నూతన టెక్నాలజీతో నిర్మాణం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములలో లేఔట్లు, అనుమతి లేని నిర్మాణాలు, అక్రమంలో కొనసాగకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ .. కబ్జాదారుల పైన ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, పటాన్చెరు ఎమ్మార్వో హరిబాబు, రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, విద్యుత్ శాఖ డి ఈ భాస్కరరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ భీమ్, డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధిస్తున్న బొర్రా సాత్విక, సుశాంత్

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఫిబ్రవరి 02

నాగుపల్లి గ్రామవాసి ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతులకు 12 సంవత్సరాల వయస్సు గల బొర్రా సాత్విక అనే ఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె, 10 సంవత్సరాలు వయస్సు గల బొర్రా సుశాంత్ అనే ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు కలరు. వీరు ఇరువురు ఖమ్మం బిబిఎం హై స్కూల్ లో చదువుతూ అతి చిన్న వయస్సులోనే కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్ లో పోచమ్మ గుడి వద్ద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో ఇద్దరు పిల్లలు బాలుర, బాలికల విభాగాలలో గోల్డ్ మెడల్ లు సాధించారు. జనవరి 4వ తేదీ ఖమ్మంలో న్యూ విజన్ స్కూల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో ఇద్దరూ గోల్డ్ మెడల్ లు సాధించారు. 2025వ సం. ఫిబ్రవరి 02వ తేదీన ఖమ్మం వర్తక సంఘం భవనంలో, ఆగష్టు 03 వ తేదీ ఎం.బి గార్డెన్ లో నిర్వహించిన పోటీలలో కూడా గోల్డ్ మెడల్ లు, ట్రోఫీ లు, సర్టిఫికెట్ లు పొందిన అక్క, తమ్ముడు లకు కరాటే పోటీలలో విజయం సాధిస్తున్న



తీరుకు పాఠశాల యాజమాన్యం కాంతారావు, కరాటే కోచింగ్ సి.హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి సాత్విక, సుశాంత్ లకు ప్రశంసలు తెలిపారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ గ్రామంలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రహ్లాద వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయాన్ని పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించగా, కళ్యాణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ఈ మహోత్సవం కన్నుల పండుగగా నిలిచింది. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.

# శంషాబాద్ పరిధిలో యువకుడి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 02, తెలంగాణ పత్రిక.

డెకరేషన్ పని కోసం పట్టణానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్టేషన్ హౌస్ స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమకుల గ్రామం మేకల బండ తండాకు చెందిన రాఘవేందర్ డెకరేషన్ పనులు చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామంలోనే జీవిస్తుండగా శనివారం నాడు నగరంలో డెకరేషన్ పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన రాఘవేందర్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ తనకు చేయగా తన ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చినట్లు తెలిపారు. రాఘవేందర్ కోసం చుట్టుప్రక్కన ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఏటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయి ంచినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# గీతంలో త్యాగరాజ ఆరాధన





పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాజ ఆరాధన 2026 వేడుకలను సంగీత కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కర్ణాటక సంగీతాన్ని ఓపెన్ ఎలక్టివ్ గా, మైనర్ ప్రోగ్రామ్ గా ఎంపిక చేసుకున్న విద్యార్థులు త్యాగరాజ కీర్తనలను హృద్యంగా ఆలపించారు. వారికి వయోలిన్ పై మహావాది వాసు, మృదంగంపై ఎం.చంద్రకాంత్ సహకారం అందించగా, వారి సహకారం ప్రదర్శన ఆధ్యాత్మిక లోతును, సంగీతంపై శ్రద్ధను పెంచాయి. తొలుత ఈ ప్రదర్శన ఆనందు మురళి, మృదు రవళిల 'ఎందరో మహానుభావులు..'తో ఆరంభమై, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆ తరువాత మృదు రవళి ఒంటరిగా 'నమో నమో రాఘవ', 'మనవ్యాలకించర..', 'బాల కనక మయా..', ఆ తరువాత చారుకేశి రాగం, అంతకు మించి ఆలాపన, తాళం, పల్లవిల మేళవింపు, వాద్య సహకార జుగల్ బందీతో అలరించారు. 'ఆడమోదిగలడే..', 'హరిదాసులు వెడలె ముచ్చట కని..' వంటి చక్కని పాటలతో ప్రేక్షకులను మైమరించారు. ఇక విద్యార్థులు 'రామా కోదండ రామా.. కళ్యాణ రామా..', గంధము పూయరుగా.. పన్నీరు గంధము పూయరుగా..' ప్రదర్శనలు ప్రేక్షకుల మన్ననలను చూరగొని, కరతాళ ధ్వనులతో వేదిక మార్మోగింది. ఈ ప్రదర్శనలు త్యాగరాజ కవి యొక్క ఆధ్యాత్మిక లోతును, సంగీత వారసత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించాయి. శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని మేళవించి, నిర్వహించిన ఈ ఆరాధన సుసంపన్నమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించడమే గాక, మనదేశ గొప్ప కళాత్మక వారసత్వాన్ని కాపాడటానికి గీతం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది. లలిత, ప్రదర్శన కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ వై.లలితా సింధూరి పర్యవేక్షణలో, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆనందు మురళి, దర్భా మృదురవళి ఈ ఆరాధనా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## సంఘబంధం భవనానికి శంకుస్థాపన



చండూరు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

చండూరు మండలం బంగారుగడ్డ ,ఉడుతలపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి రూ.20 లక్షలు మంజూరైన సంగబంధం భవనానికి సర్పంచ్ కావలి శివాని సురేష్, బోయపల్లి సునీత భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారము గారు, ఏపీఓ యాదయ్య గారు, ఉపసర్పంచ్ శిలుముల రజిత రమేష్, సంగబంధం అధ్యక్షులు కావలి అలివేలు, వార్డు సభ్యులు కావలి అశోక్, కావలి యాదమ్మ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బుసిపాక శంకర్, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఏఈ




ముధోల్: 02ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని బోరిగాం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ ఏఈ మనోజ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పురోగతి గురించి పంచాయతీ కార్యదర్శి పద్మజ ను అడిగి తెలుసుకు న్నారు. లబ్ధి దారులకు విడతల వారీగా ఖాతాల్లో డబ్బులను జమ చేయడం జరుగు తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల వివరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లెడ కిష్టయ్య తోపాటు లబ్ధిదారులు ఉన్నారు.

# నాచారం డివిజన్ కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు కార్పొరేటర్ భర్త పై దాడి చేసిన బిజెపి నాయకులు పోతగాని గోపాల్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

నాచారం రైతు బజార్లో ఉన్న బోరు గత కొద్ది రోజులుగా పనిచేయడం లేదు దీనికి కారణం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్ యొక్క వైరు తెంపుకొని పోవడం జరిగింది నీళ్లు రాకపోవడంతో రైతు బజార్ వ్యాపారులు రైతు బజార్ లో ఉన్నటువంటి బస్తీ దవఖాన డాక్టరు నర్సులు కార్పొరేటర్ కు ఫోన్ చేసి నీళ్లు లేకపోవడంతో తమ ఇబ్బందులు తెలియజేయడం జరిగింది. కార్పొరేటర్ మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తమ సొంత ఖర్చులతో బోరు మోటర్ రిపేర్ చేయించడానికి ఒప్పుకొని సోమవారం బోర్ మోటార్లు బయటికి తీసే ప్రత్యేక టీమ్ ను పిలిపించి పనులు ప్రారంభించడం జరిగింది. స్థానికంగా మార్కెట్లో ఉన్న వారికి తెలియచేసి బోర్ మోటార్ రిపేర్ చేయించుకోవాలి అని చెప్పడం జరిగింది మోటార్ బయటికి తీసిన తర్వాత తెగిపోయిన వైర్లు మార్చడానికి కొత్త వైర్లు కావాలని ఫోన్ చేయడంతో వైర్ కొని పంపడం జరిగింది ఇంతలో నాచారం డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి లు బోరు రిపేరు చేస్తున్న ప్రదేశానికి వచ్చి ఫోటోలు దిగడం జరిగింది. కార్పొరేటర్ తమ సొంత ఖర్చులతో బోరు మోటర్ రిపేరు చేయిస్తున్నారు మీరు ఎందుకు ఇక్కడికి వచ్చారు అని అడగడంతో గొడవకు దిగాడు ఈ విషయం తెలిసిన నేను బోర్ రిపేర్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లడంతో గోపాల్ గౌడ్ కార్పొరేటర్ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడు మీరు ఇంతవరకు ఎందుకు చేయలేదు నేను చేయిస్తుండే కదా అని దౌర్జన్యంగా ఒక మహిళా కార్పొరేటర్ పై మర్యాద లేకుండా ప్రవర్తించాడు ఈ విషయం తెలిసిన కార్పొరేటర్ భర్త సాయిజన్ శేఖర్ సంఘటన స్థలానికి రావడం జరిగింది వచ్చి వాస్తవానికి ఈ బోర్ రిపేర్ చేపించేది ఎవరు అని బోర్ రిపేర్ చేసే వ్యక్తులను పిలిపించి అడగడం జరిగింది ఇది విన్న తర్వాత కూడా గోపాల్ గౌడ్ అక్కడి నుంచి వెళ్లకుండా కార్పొరేటర్ భర్తతో గొడవ పడుతున్నాడు ఇంతలో కార్పోరేటర్ భర్త సాయి జన్ శేకర్ రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా నేను చేస్తున్న పని వద్ద వచ్చి ఫోటోలు దిగడం ఇది సంస్కారం కాదు అని అనడంతో అక్కడ నుంచి వెళ్ళిపోకుండా అక్కడే ఉండి మీరు ఎవరు నాకు చెప్పడానికి అంటూ




కావాలని గొడవ చేసే ఉద్దేశంతో సాయిజం శేఖర్ అనని మాటల్ని అన్నట్లుగా అందరి ముందు మాట్లాడడంతో వీడియో రికార్డ్ ఉంది కదా చెక్ చేసుకో నేను కేవలం దమ్ము మాత్రమే అన్నాను మీరు ఇంకా కల్పించి అంటున్నారు అని చెప్పడంతో అక్కడ తోపులాట జరిగింది ఈ తోపులాటలో గోపాల్ గౌడ్ ఏ వస్తువుతో నన్ను గాయపరిచాడో తెలియదు కానీ నా చేతిపై మూడు ప్రదేశాలలో విపరీతమైన దాయమై రక్తస్రావం జరిగింది గోపాల్ గౌడ్ అనే వ్యక్తి అతని ఇంటి ముందు కూడా డ్రైనేజీ రోడ్లు వేసే సమయంలో కూడా ఇలాగే ప్రవర్తించి అప్పటి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తో కార్పొరేటర్తో గొడవపడ్డాడు గత వారం క్రితం కూడా నాచారంలో దోమల సమస్యపై ధర్నా చేస్తూ ఒక మహిళా కార్పొరేటర్ అని కూడా మర్యాద లేకుండా వారి మనుషుల తో ఇష్టం వచ్చినట్లుగా కించపరిచే విధంగా మాట్లాడించాడు. ఇదే విషయమై కార్పొరేటర్ తన భర్తతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రాజకీయంగా ఎదుర్కోలేక నాచారం డివిజన్లో 10 సంవత్సరాల కాలంలో ఎనలేని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసిన వీరితో గెలవడం కష్టమని తెలిసి కాంగ్రెస్ బిజెపి నాయకులు కలిసికట్టుగా నా పైన బుదదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని కార్పోరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## సైకత శిల్ప ప్రతిష్టారాధనకు ఆహ్వానం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 2

కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు.సోమవారం ఇందిరా భవన్ లో కార్యక్రమ ఆర్గనైజర్ వేముల ఉమారాణి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్, కళ్ళేపెల్లి దుర్గయ్య, వరప్రసాద్, వెంకట్ రెడ్డి లున్నారు.

# హైదరాబాద్ లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం నిర్మించాలి

**- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ రాథోడ్ డిమాండ్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక)



హైదరాబాద్ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో కనీసం ఒక ఎకరం స్థలం కేటాయించి పాలరాతి విగ్రహంతో భవ్యమైన మందిరాన్ని నిర్మించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే బంజారా భవన్, బంజారాహిల్స్ లో జరిగిన శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవంలో మాట్లాడుతూ... భవ్యమైన శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని హైదరాబాద్ నగరంలో నిర్మించి బంజారా సమాజానికి కానుకగా ఇస్తానని చేసిన వాగ్దానాన్ని గుర్తుచేస్తూ ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది లేనియెడల పాలకులు తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది తెలియజేశారు. నిజాం ప్రభుత్వ పరిపాలన కాలంలో హైదరాబాదులోని బంజారాహిల్స్ ప్రాంతాన్ని సందర్శించిన విషయాన్ని మహారాజ్ మహిమా నిత్యాన్ని తెలుసుకున్న నిజాం ప్రభువు గోల్కొండ కోట సందర్శనానికి రమ్మని ఆహ్వానాన్ని పంపిన విషయాన్ని మహారాజ్ మహిమలకు ముగ్ధుడైన నిజాం ప్రభువు బంజారా దర్వాజాను కట్టించిన విషయాన్ని బంజారా జాతిని చైతన్యపరిచి ఆధ్యాత్మిక మార్గంలో నడిపించిన మహనీ యుడని గుర్తు చేస్తూ అలాంటి మహారాజ్ కి రాజధానిలో ఒక ప్రతిష్ఠాత్మక స్థానం కల్పించడం కోసం భవ్యమైన శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరం నిర్మించటమే సమాజానికి గౌరవప్రదమని తెలిపారు. ఈ మందిర నిర్మాణ డిమాండ్ రాజకీయాల కోసం కాదని బంజారాల ఆత్మగౌరవం మరియు ఆధ్యాత్మిక భావాలకు సంబంధించినది అని తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ పేద మధ్య తరగతి ప్రజలకు వరం

**- మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక



సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భం గా రామ్ కుమార్ 60వేలు, సుజాత 60 వేలు, సురేందర్ రావు 60 వేలు, బండారి బిక్షపతి 60 వేలు, లీనో 60 వేలు, మారతమ్మ 26 వేలు, రామగిరి తిరుమల 28 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్ నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ కృష్ణా రెడ్డి ఈగ అంజయ్య ముదిరాజ్ కొంపల్లి బాలరాజ్ ఆకిటి ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్ లూకాస్ మహేంద్ర ముదిరాజ్, సాగ శ్రీధర్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, సుధాకర్, డేవిడ్,బుల్లెట్ అశోక్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమే

- చట్టపరంగా న్యాయం అందిస్తాం
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 02 ఫిబ్రవరి

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాస రావు కి నేరుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ సౌమ్య మృతి బాధాకరం

- కుటుంబానికి కోటి ఆర్థిక సాయం-ఉద్యోగం కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి



దేవరుప్పుల, ఫిబ్రవరి 2 (తెలంగాణ పత్రిక):

నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ కానిస్టేబుల్ పద్మశాలి ముద్దుబిడ్డ సౌమ్య విధి నిర్వహణలో గంజాయి ముఠా చేతిలో మృతి చెందడం బాధాకరమని, ఆమె కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందించి, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన దేవ రుప్పులలో మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న మహిళా అధికారిపై మత్తులో ఉన్న గంజాయి స్మగ్లర్లు దాడులకు తెగబడడం ఆందోళనకరమని అన్నారు.. మత్తు పదార్థాల రవాణా వినియోగం పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమె మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కోటగిరిలో నూతన బస్టాండ్ నిర్మాణం.

- సిపిఐ పోరాట ఫలితమే జిల్లా కార్యదర్శి సుధాకర్



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీనలంద పాఠశాలలో సిపిఐ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిపిఐ సుదీర్ఘ పోరాట పలితమే కోటగిరి మండల కేంద్రంలో నూతన బస్టాండు నిర్మాణం చేపడుతున్నారన్నారు. కోటగిరిలో బస్టాండు లేక మహిళలకు మరుగుదొడ్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. విద్యార్థులు వివిధ గ్రామాల ప్రజలు మండల ప్రజలు మహిళలు నడిరోడ్డుపై నిలబడి బస్ కోసం ఎదురుచూసిన రోజులు గుర్తుకు వచ్చాయని సమావేశం లో తెలిపారు. నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని పలు సందర్భాల్లో సిపిఐ ప్రజల పక్షాన నిలబడి సిపిఐ సుదీర్ఘ పోరాటాలు నిర్వహించి తాహసిల్దార్ కు వినతి పత్రాలు సమర్పించి దశరవారీగా ధర్నాలు రాస్తారోకోలు చేపట్టడంతో మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సిపిఐ పోరాటాల తరపున నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ బాన్సువాడ ఇన్చార్జి దుబాస్ రాములు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్ వీరేశం వార్డు సభ్యులు గూడు మియా పోతంగల్ మండల కార్యదర్శి ప్రసాద్ బర్ల సునీల్ ముజిప్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీ ప్రణాళిక ప్రకారం శివరాత్రికి వసతులు కల్పించాలి

- సమన్వయంతో జాతర వేడుకలు విజయవంతం చేయాలి
- వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమన్వయ సమావేశం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 02, తెలంగాణ పత్రిక

మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు అల్పాహారం చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని, వేములవాడ ఏరియా హాస్పిటల్, సిరిసిల్ల జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. నాంపల్లి వద్ద భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్ల కల్పనకు ఇద్దరు అధికారులను నియమించామని వివరిం చారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. వేములవాడలో లాడ్జ్ లలో అద్దెలు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జాతరలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగిం చకుండా చూడాలని, క్యూ లైన్ల వద్ద తాగునీటిని స్టీల్ గ్లాస్ లలో ఇవ్వాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. వచ్చిన భక్తులు దర్శనం, క్షేమంగా వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జాతరకు సంబందించిన పనులన్నీ రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు ఎస్పీ మహేష్ బీ గితే**

మహా శివరాత్రి సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బీ గితే తెలిపారు. సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ భద్రత చర్యలు పర్యవేక్షిస్తామని వివరించారు. తిప్పాపూర్ బస్సు స్టాండ్, ఇతర బస్సు స్టాండ్, రద్దీ ప్రదేశాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర, స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో అందిస్తారని వెల్లడించారు. సమావేశంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓలు రాధాబాయి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ డివిజన్‌కు మరోసారి వరదలా నిధుల మంజూరు

- వివిధ అభివృద్ధి పనులకు రూ.10 కోట్ల నిధులు
- కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగా ఏకంగా వివిధ అభివృద్ధి పనులకు రూ. 8.32 కోట్ల నిధులొచ్చాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నిధులను మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపిన మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ కార్పొరేటర్ 1. ఉప్పల్ న్యూభరత్‌నగర్ 1 కోటి 48 లక్షలు ప్రధాన నాలా వరకు రూ.68 లక్షలతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం , న్యూ భారత్ నగర్ సీసీ రోడ్డు నిర్మాణానికి 80 లక్షలు 2. ఉప్పల్ లోని చాకలి బస్తీలో రూ.30 లక్షలతో పైప్ డ్రెయిన్ల పునర్నిర్మాణం, 3. ఉప్పల్ డివిజన్‌లోని చర్చి కాలనీలో రూ.కోటి 18 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 4. ఉప్పల్ డివిజన్‌లోని శ్రీ రమణపురంలో రూ.52 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 5. ఉప్పల్ డివిజన్‌లోని శ్రీ రమణపురం ప్రాంతంలో రూ.95 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 6. ఉప్పల్ డివిజన్‌లోని కె.టి.ఆర్ నగర్‌లో రూ.కోటి 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, 7. ఉప్పల్ లోని శాంతి నగర్, సత్య నగర్‌లలో రూ.97 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 8. ఉప్పల్ పరిధిలోని విజయపురి కాలనీలో రూ.58 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 9. ఉప్పల్ లోని సాయి బాబా కాలనీ, హనుమసాయినగర్‌లలో రూ.64 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 10. ఉప్పల్ డివిజన్‌లోని లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర కాలనీలలో రూ.92 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 11. ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, 12. -శ్రీ శ్రీ నగర్ కాలనీ(బీబీసాహెబ్ మక్తా) 90 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్డు నిర్మాణ సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం.




# రైతులకు సెల్ ఫోన్ తోనే యూరియా బుకింగ్ సదుపాయం

- అప్ తో రైతులకు సేవలకు సులభతరం..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 2 ( తెలంగాణ పత్రిక).

రైతులకు వారి ఇంటినుండే యూరియా ను బుక్ చేసుకునే వెసులుబాటును కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్‌ను తీసుకు రావడం జరిగింది. ప్రస్తుత యాసంగి పంట కొరకు యూరియా కొనుగోలును రైతు యొక్క పట్టాదారు పాస్బుక్ భూమి విస్తీర్ణానాన్ని ప్రామాణికంగా తీసుకొని వ్యవసాయ కమిషనర్ ఆదేశాల ప్రకారం యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతున్నది. ఈ పంట కాలానికి ఇప్పటికే కొనుగోలు చేసిన యూరియా బస్తాలను లెక్కలోకి తీసుకొనబడుతుంది. యాప్ లోని అర్హత కలిగిన బస్తాల నుండి ఇప్పటికే కొనుగోలు చేసిన యూరియా బస్తాలను మినహాయించి అర్హత కలిగిన మిగిలిని బస్తాలను మాత్రమే రైతులకు అందించడం జరుగుతుంది. ఒకవేళ విస్తీర్ణంకి సరిపడు/ఎక్కువ బస్తాలను ఇప్పటికే కొనుగోలు చేసుంటే, అప్ లో బుకింగ్ చేసుకున్నా అర్హతకన్నా ఎక్కువ యూరియా బస్తాలను ఇవ్వడం జరుగదు.రైతు సోదరులు తన భూమి విస్తీర్ణాన్ని తెలియజేయడానికి పట్టా పాస్బూక్ జిరాక్స్‌ను కానీ, అప్ లోని విస్తీర్ణాన్ని కానీ దుకాణంలో చూపించ వలెను. ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి యూరియా అమ్మకము దారులకు సహకరించాలని కోరుతున్నాము.వరి పంట సాగు చేసిన భూమికి



ఎకరాకు 2.5 బస్తాలు, మొక్కజొన్న పంటకు 4 బస్తాల చొప్పున పంట పూర్తికాలానికి ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయ అధికారులు రైతు సోదరులకు తెలియజేస్తున్నారు.

# కాంగ్రెస్లోకి భారీ చేరికలు ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ యువత భారీ చేరికలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గంలో రామంతపూర్ డివిజన్ భరత్ నగర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ ల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు కాంగ్రెస్ పార్టీ లో రామంతపూర్ డివిజన్ భారత్ నగర్ రామరాజ్ వినీత్ మహేందర్ అజయ్ రాజేష్ విజయ్ అరుణ్ శేఖర్ విన్నూ యాదవ్ లక్ష్మణ్ గౌతం సాయి బాబు క్రిస్నా కిషోర్ రాకేష్ యశ్వంత్ లక్కీ క్రైన్ పవన్ సోనూ చింటూ తేజ శివుడు,సందీప్,అఖిల్,సాయి ,సాయిగణేష్ ,బరత్,నవీన్,ఆదర్శ్,కమల్,అభినవ్,తేజ,పూర్ణచెంద్ర,బాల్‌రాజ్,గౌశిక్,శాంతన్,సోమేష్,వినయ్ ,సాగర్,మోను,జేషు ,రాకేష్ , మహి రవి దినేష్సాయి, క్రాంతి, చందు, సృజన్ సుజిత్,చరణ్,బన్నీ,శ్రీకాంత్ రామంతపూర్ నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్ , టీపీసీసీ డెలిగేట్ మహమ్మద్ తోఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జిలీల్ పాషా, బుక్క సురేష్,గరికే సుధాకర్, శామ్యూల్,గుండమనేని భాస్కర్ గంగపుత్ర,



పెద్దిరాజు సందీప్, భాస్కర్,సాగ శ్రీధర్, జిల్లు బురాన్ , ముత్యాల బాబు, , సీమగండ్ల జంగయ్య, ముత్యాల జంగయ్య, అంబిక, మిట్టు గౌడ్,సచిన్, బుల్లెట్ అశోక్,చింటూ, శంకర్, పెంటయ్య, యాదగిరి, రాజమౌళి, జంగారెడ్డి, ఉదయ్, రవి, జిల్లు, రాజు, రామకృష్ణ, నవీన్,సలీం ఒక రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణకు మేలు చేసే బడ్జెట్ ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి మేలు చేసేలా ఉందని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ఉపాధి అవకాశాల విస్తరణకు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. నవ భారత యువత భవిష్యత్తుకు పెట్టుబడిగా ఈ బడ్జెట్ నిలుస్తుందని కొనియాడారు. 'వికసిత్ భారత్' లక్ష్యంగా రూపొందిన ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాద్‌కు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల ప్రకటనతో తెలంగాణ రాష్ట్రం జాతీయ వృద్ధి యంత్రంగా మరింత బలపడనుందని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ దృష్టితో రూపొందిన ఈ బడ్జెట్ దేశీయ తయారీ రంగానికి ఊతమివ్వడంతో పాటు ఇంధన, రక్షణ రంగ భద్రతను మరింత బలోపేతం చేస్తోందన్నారు. దిగుమతులపై ఆధారాన్ని తగ్గిస్తూ ఉపాధి సృష్టి, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, కొనుగోలు శక్తి వృద్ధి, నాణ్యమైన విద్యావైద్య సేవల విస్తరణకు ఈ బడ్జెట్ బలమైన పునాదిని వేస్తోందని అన్నారు. ఈ విధానాల ఫలితంగా దేశం సుమారు 7 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతోందని



పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రైతుల సౌభాగ్యం, మహిళల సాధికారత, యువత ఆశయాల సాధనకు అనుగుణంగా అన్ని రంగాల అభివృద్ధి, సంక్షేమానికి ఈ బడ్జెట్ దోహదపడుతుందని డా. చిన్న మైల్ అంజిరెడ్డి తెలిపారు.

# ఉప్పల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మాతృ సమ్మేళనం

**- సప్త శక్తి సంగం కార్యక్రమంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారుద. గుజ్జుల చంద్రకళ అధ్యక్షత వహించారు కుటుంబ ప్రబోధన పర్యావరణం సంబంధించి భారతీయ దృష్టి అనే అంశం పై ప్రస్తావించడం జరిగింది విశ్వ మాంగళ్య సంస్థ సభ్యులు వరుని నారి శక్తి అంశము పై క్లుప్తంగా వివరించారు ముఖ్య అతిథి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మహిళల యొక్క పాత్ర ఆమోఘం అన్ని రంగాల లో ధైర్యం తో ప్రతి అంశము లో ముందుకు దూసుకెళ్తూ ఉన్నారు అని అన్నారు మంజుల మాతాజీ విశిష్ట మహిళ విజయలక్ష్మి కి సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో గోనె నీరజ సరూపమ్మ ఉమా మందుముల అంజి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి అంకన్న గారి రమాదేవి మొసంగి ఉమాదేవి శ్యామీర్ పేట సుశీలమ్మ పంగ రమ్య ధనమ్మ తో మొత్తం 150 మహిళలు పాల్గొన్నారు.





# సకాలంలో ఓ పాజిటివ్ రక్త కణాలు అందజేసిన ఓరుగంటి మల్లేష్ గుప్త

**- ఆపదలో ఉన్న మహిళ ప్రాణాలను కాపాడడం అభినందనీయం**

**- రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

కామారెడ్డి ,ఫిబ్రవరి 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మంజీర(45) కు అత్యవసరంగా ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని యశోద వైద్యశాల వైద్యులు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు తెలియజేయడంతో వెంటనే స్పందించి ఐవిఎఫ్ నాయకులు ఓరుగంటి మల్లేష్ సహకారంతో తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత ఓరుగంటి మల్లేష్ ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేయడం జరిగిందని, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం ఎంత దూరమైనా వెళ్తూ సొంత ఖర్చులతో సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రాణాలను కాపాడడం అభినందనీయమని, మానవత్వానికి మించిన మతం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తురగాలన్నారు.ఆపదలో ఉన్నవారికి సహాయంగా నిలువ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదాత మల్లేష్ కి అభినందనలు తెలియజేశారు.



# శ్రీనగర్ కాలనీ లోని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి :బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్ వారి అసోసియేషన్ సభ్యులతో జిహెచ్ఎంసి అధికారులతో పర్యటించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ నూతనంగా సాంక్షన్ అయిన పనులకు వెంటనే చేపట్టాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్ వారి అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి అంజయ్య శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు



# కంటి ఆసుపత్రిని సందర్శించిన రబింద్ర విద్యార్థులు



ముధోల్:02ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిని సందర్శిం చారు. ఆసుపత్రి మేనేజర్ శ్రీకాంత్, ఆసుపత్రి అప్తమాలజి టెక్నీ షియన్ రామదాసు, వైద్యులు వినోద్, సాయన్నలు ఆస్పత్రి విషయాలను విద్యార్థులకు బోధించారు. సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సర్వేంద్రి యానం నయనం ప్రధానం మన శరీరంలో కనులు ప్రధానమైన వని దానిని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నా రు.ప్రతి ఒక్కరు కంటి చూపు కోసం ఆకుకూరలు తీసుకోవాలన్నారు. మానవ శరీరంలో అత్యంత ప్రధాన మైన అవయవాలు కళ్ళని కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దేనికై ఎక్కు వసేపు ఎల్ఈడి స్క్రీన్లు కలిగిన టువంటి మొబైల్లు చూడకపోవడం చాలా మంచిదని ఎక్కువసేపు మొబైల్ చూడడం వల్ల కళ్ళు ఒత్తిడికి గురై చూపు కోల్పోయే అవకాశం ఉందన్నారు. నేత్రదానం చాలా గొప్పదని నేత్రదానం పట్ల అపోహలను విడిచి పెట్టాలని ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశా ల ఇంచార్జీ గంగాధర్, ఉపాధ్యా యులు రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు

# ఉప్పల్ జోన్లో సెల్ఫ్ సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు

**- అదనపు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ ఆధ్వర్యంలో సమావేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

అదనపు కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ఐఏఎస్, ఉప్పల్ జోన్ కొత్త ఎస్ ఎస్ జిల (సెల్ఫ్‌సపోర్ట్ గ్రూపులు) ఏర్పాటుపై ఆర్ పి వారీగా సమీక్ష నిర్వహించాలి అనే దాని పై సమావేశం నిర్వహించారు. అర్హత కలిగిన మహిళలను గుర్తించడానికి ఇంటింటికి సర్వే నిర్వహించ బడుతుంది వారిని ఈ క్రింది విధంగా వర్గీకరించాలి 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు. వైకల్యాలున్న వ్యక్తులు సమూహాలను ఏర్పాటు చేసిన తర్వాత అర్హత కలిగిన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు అందించాలన్నారు,జి. రాజు, డిప్యూటీ కమిషనర్, సర్కిల్-9, ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మావతిసర్కిల్-9, ఉప్పల్ జిహెచ్ఎంసి సమావేశంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ఉర్దూ సృజనాత్మక రచన' పై వర్క్‌షాప్






తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2: బోధన్ మండలం:

బోధన్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూలో సృజనాత్మక రచన మెళకు వలు అనే అంశంపై సోమవారం రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విశ్వవిద్యాలయం (డిచ్‌పల్లి) ఉర్దూ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుల్ రానా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గుల్ రానా మాట్లాడుతూ. విద్యార్థులు ఉర్దూ భాషపై పట్టు సాధించాలని, సృజనాత్మక రచనల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆమె ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఉర్దూ ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూ విభాగం హెడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నాహెదా బేగం, ఆర్మూర్ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ అబ్దుల్ రహీమ్ దావూదీ, పాటు. పట్టణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.వి. సత్యనారాయణ, డాక్టర్ బాబురావు, ఉర్దూ లెక్చరర్ ఎండీ ముద్దస్సిర్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



# ఎన్నికల్లో పోటీ కోసం కన్న కూతురిని హత్య చేసిన తండ్రి



తెలంగాణ పత్రిక బోధన్ మండలం.ఫిబ్రవరి 2....

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్‌కి అతి దగ్గరలో ఉన్న మహారాష్ట్రలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కెరూర్ సర్పంచ్‌గా పోటీ చేయాలనే ఉద్దేశంతో కూతుర్ని హత్య చేసిన తండ్రిని అతనికి సహకరించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిపి సాయి చైతన్య తెలిపారు మహారాష్ట్ర ముక్కెడుకు చెందిన ప్రోచి మృతదేహం ఇటీవల ఎడపల్లి ఏ ఆర్ పి క్యాంప్ మృతదేహం లభ్యమైనది నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రాచి తండ్రి పాండురంగ ప్రస్తుత సర్పంచ్ గణేష్ షిండే తో కలిసి హత్య చేసినట్లు తెలిసిందని అన్నారు. రోజురోజుకీ హత్యలు మరియు ప్రజల్లో వ్యామోహం పెరిగిపోతుందని ఏ ఆర్ పి క్యాంప్ కెనాల్ లో బాలిక మృతదేహం సంబంధించిన కేసును పోలీసులు చేదించారు వివరాలను సిపి.సాయి చైతన్య వివరించనున్నట్లు. బాలిక మృతదేహం కోసం బోధన్ ఏసీపీ. మూడు టీం లను ఏర్పాటుచేసి నిందితుల కోసం దర్యాప్తు చేపట్టారు బాలిక మహారాష్ట్రలోని ముకేడ్ కు చెందిన. ప్రాఛీ కొండమంగలేగా గుర్తించారు. దీంతో పోలీసులు అక్కడకు వెళ్లి వివరాలు సేకరించారు. బాలికను కన్న తండ్రి సర్పంచ్ పదవి కోసం హత్య చేసినట్లు గుర్తించారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 02 (భరత్ నగర్) పస్తాపూర్ నుండి ఇంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి 40 మంది నాయకులు జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ మల్కాపురం శివకుమార్ గారు ఎన్నికల పరిశీలకులు ప దేవిశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్ పస్తాపూర్ పురుషోత్తం రెడ్డి రాజా రమేష్ చంద్రశేఖర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి అజారుద్దీన్

**– సమక్షం లో జహీరాబాద్ నారాయణ్ ఖేడ్ మున్సిపాలిటీ ల కాంగ్రెస్ అభ్యర్థుల బిఫారాలు అందించిన డిసిసి అధ్యక్షురాలు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 2(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మున్సిపాలిటీ లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి బిఫారాలు అందజేశారు అభ్యర్థులు తమ బిఫారాలు సమర్పించేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థులకు బిఫారాలు పంపిణీ చేశారు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి అజారుద్దీన్ సమక్షం లో నిర్మలా జగ్గారెడ్డి జహీరాబాద్ మున్సిపాలిటీ బిఫారాలు అందజేశారు జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్ లకు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు జహీరాబాద్ బి ఫారాలను నియోజవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి లకు ఆమె అందించారు.

## అంగరంగ వైభవంగా ముజ్జిగ మల్లన్న రథోత్సవం

నిర్మల్ రూరల్ మండల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2



నిర్మల్ రూరల్ మండల్ లోని ముజిగ గ్రామంలో ముజ్జిగా మల్లన్న జాతరలో మూడవ రోజున మహిమగల మల్లన్న దేవుని యొక్క రథోత్సవం ముజ్జిగా దేవాలయంలో జరపడం జరిగింది ఈ రథోత్సవంలో వివిధ గ్రామాలతో పాటుగా ఇతర రాష్ట్రాలలో నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారి రథోత్సవంలో తాడు పట్టుకుని రోతాన్ని ముందుకు లాగారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని గుడి కమిటీ సభ్యులు తెలిపారు

# సి పి ఎస్. ఉద్యోగుల పెండింగ్ డీఏ వాయిదాల బకాయిలను తక్షణమే చెల్లించాలి

**– టీఎస్ సిపిఎస్ఈయు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర డిమాండ్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు మండలంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుతం అవి 60కి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఈ నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఇ యు. మండల అధ్యక్షుడు జి. మల్లేశం, ప్రధాన కార్యదర్శి మనోహర్, జి. చంద్రమౌళి, షాహిద్ అలీ, ఆర్. లక్షపతి, పెనుక విజయ్, మడిపెద్ద శీను, డి. రమేష్, ఎన్. కుమార్ స్వామి, గట్టు రజిత, స్ఫూర్తి వాహిని, సుస్మిత, ఉమామహేశ్వరి, ఎన్. ఉష, రమాదేవి, బి. రవి, రవీందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బిజెపి బలపరిచిన అభ్యర్థి ఆరో వార్డు డాక్టర్ రాజు గౌడ్ గారికి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

సంగారెడ్డి ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక..



సంగారెడ్డి జిల్లా ఆరో వార్డు అభ్యర్థి డాక్టర్ రాజు గౌడ్ గారికి మీ అమూల్యమైన ఓటు గెలిపించాలని ప్రార్థన చేస్తూ కమలం గుర్తుకే మన ఓటు అంటూ భారీ మెజార్టీతో ప్రచారం కొనసాగించారు. ఇలాంటి అప్పుడు ఆయన మాట్లాడుతూ ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డును 23 నెల పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని నినాదంతో ముందుకు పోతున్నారు. ఇలాంటి అప్పుడు తెలుసుకోవాల్సిన మహిళలు నెలలు 2500 హామీ 28 నెలలకు రూపాయలు 62,500 బాకీ, అలాగే వృద్ధులకు బీడీ కార్మికులకు నెలకు 4000 రూపాయలు హామీ 24 నెలలకు 50000 బాకీ, దివ్యాంగులకు పెన్షన్ నెలకు రూపాయలు ఆరువేలు హామీ 24 నెలలకు 50000 బాకీ, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ, విద్యార్థులకు స్కూటీ బాకీ, ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ. 80 వేల కోట్లు బాకీ. ఇన్ని బాగున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా నడుపుతారని ఆయన వార్డులో చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ వస్తున్నప్పుడు కూడా వారు అభివృద్ధి చేయడంలో శూన్యమని ఆయన తెలియజేశారు. మా ప్రభుత్వం రాగానే సెంట్రల్ గవర్నమెంట్ పండుతో రోడ్లు గాని డ్రైనేజీ గాని ఉన్నటువంటి వృద్ధుల పెన్షన్ గాని కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలను అమలులోకి తెస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగినది. ఇట్లాంటప్పుడు ప్రతి మనిషి ప్రతి పౌరుడు కూడా కమలం పువ్వు గుర్తుకే మన ఓటు అంటూ బిజెపి పార్టీ ఆడో వాడు అభ్యర్థికి రాజుగాడు కు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ భారీ ప్రచారంలో పాల్గొన్నారు. ఇక ఐదు రోజుల్లో ఉన్న ప్రచారంలో భాగంగా ఆయన చేసేది అన్ని ప్రచారంలోనూ బాకీ కార్డు మరియు అభివృద్ధి పనులపై ప్రచారం చేసి గెలవాలని ఆలోచనతో పనిచేస్తున్నామని తెలపడం జరిగినది.

# గ్రామ విద్యుత్ సమస్యల పై విద్యుత్తు అధికారి డీఈ కి వినతి పత్రం అందజేత

**– నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ**

మునగాల : ఫిబ్రవరి 02(తెలంగాణ పత్రిక)



గ్రామ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సోమవారం మునగాల మండలం నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ హుజూర్నగర్ డివిజన్ విద్యుత్ అధికారి డీఈ వెంకట కృష్ణయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను. వేరే చోటకు మార్పు చేయాలని గతంలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి వాటికి విద్యుత్తు తీగలను ఏర్పాటు చేయకుండా ఉన్న వాటికి విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి. గ్రామంలో ఎస్సీ కాలనీ నుంచి వైకుంఠధామం వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు సరఫరా లేనందున దానిని పునరుద్ధరించాలని గ్రామంలో వివిధ వార్డులలో నూతనంగా కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యల తీర్చిదిద్దాలని తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహణలో అలసత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న సంబంధిత మండల ఏఈ మరియు క్షేత్రస్థాయి సిబ్బంది తీరు మార్చుకునేలాగా వారికి హెచ్చరికలు జారీచేయాలని. గ్రామంలో విద్యుత్తుకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న సకాలంలో స్పందించి తగిన విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. హుజూర్నగర్ డివిజన్ విద్యుత్ అధికారి డిఈ స్పందిస్తూ మండల ఏఈ స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్తు సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి అవకాశం ఉన్నంతవరకు త్వరితగతిన పరిష్కరించాలని. స్థానిక అధికారులు లు తీరు మార్చుకోవాలని నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలనీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు.

# సుమా రెసిడెన్సీ నూతన పాలకవర్గానికి తుంగతుర్తి రవి ఘన సన్మానం







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లిలోని సుమా రెసిడెన్సీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కలిసి, వారిని సన్మానించారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శరత్ బాబు ప్రధాన కార్యదర్శి ఎం. కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. చంద్రశేఖర్ సంయుక్త కార్యదర్శులు డి. అక్షిత్ యాదవ్, ఎం. చంద్రకాంత్, కోశాధికారి టి. మురళి, గౌరవ ముఖ్య సలహాదారు ఎస్.శ్యామ్ రావు, సలహాదారులు ఎం. సుభాష్, జంగారెడ్డిలను కె. గణేష్, ఎం. రవికాంత్, సారం బాబు, వి. లక్ష్మణ్ రావు, ఎస్. ప్రశాంత్, వైస్ కెప్టెన్ వెంకట్ వర్మ, జె. సత్యనారాయణ, ఎం. విష్ణు వర్ధన్ రావు, టి. ఏ బి విశాల్ రెడ్డి, ఎం. నవాజ్, లక్ష్మీనారాయణ లనుఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని, నివాసితుల సమస్యల పరిష్కారంలో తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని రవి గారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రతి సభ్యునికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మజర్, మనిరాం నాయక్, నాగ రాజు,వెంకటేష్ గౌడ్ (చింటూ)మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# “మన ఇసుక వాహనం“ పై అవగాహన సదస్సు

- ఇసుక కొరకు ఆన్లైన్ నమోదు చేసుకోవాలి ఎమ్మార్వో...

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2.

కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు “ మన ఇసుక వాహనం“ (మీ డిజిటల్ ఇసుక బుకింగ్) కొరకు అవగాహన సదస్సులు తహసిల్దార్ గంగాధర్ నిర్వహించారు. ఆయన ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ... గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఇసుక కొరకు ఆన్లైన్ ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శుల వద్ద పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి మంజూరైన వారికే ఇసుక పొందుటకు ఆన్లైన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమ ఇసుక అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించే విధంగా పనిచేయాలన్నారు. గ్రామ పంచాయతీలో ఇసుక లబ్ధిదారుల కొరకు రిజిస్టర్లను ఉంచుతూ లబ్ధిదారునికి ప్రతిరోజు ఎన్ని ఇసుక ట్రాక్టర్లు అందించారో తెలుసుకునేందుకు పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. రోజువారి వివరాలను జిల్లా అధికారులకు నివేదిక ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం తరఫున కొడిచర్ల పోతంగల్ హంగార్గ సుంకిని గ్రామాల ఇసుక క్వారీలను నుండి ఇసుకను అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాదారు పొలాల నుండి



ఇసుకను అనుమతులు పొందుటకు దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... ట్రాక్టర్ యజమానికి ట్రాక్టర్ ట్రాలీ అనుబంధంతో నెంబర్ కలిగి ఉండాలి ట్రాక్టర్ నడిపే డ్రైవర్ కు లైసెన్సు ఉండాలన్నారు డ్రైవర్ ఏ ట్రాక్టర్ నడిపినచో ఆయన పూర్తి వివరాలను గ్రామపంచాయతీ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కొత్తంగల్ కోటా గిరి ఎంపీడీవోలు విష్ణు చందర్ స్థానిక ఎస్సై సునీల్ ముజాఫర్ బేగ్ హౌసింగ్ ఏఈ ఆదర్శ గౌడ్ మండల రెవెన్యూ అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ ఆద్వర్యం లో పూర్తి

కామారెడ్డి ,ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లాలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్/అదనపు ఎన్నికల అధికారి మధుమోహన్, అదనపు కలెక్టర్ విక్టర్ల పర్యవేక్షణలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు ప్రిసైడింగ్ అధికారులు ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులులను ర్యాండమైజేషన్ విధానం ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 4వ తేదీన నాలుగు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయని, అలాగే పోలింగ్ సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) ప్రక్రియ 10వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. శిక్షణ & డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు : బాన్సువాడ : మున్సిపల్ కార్యాలయం శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం SRNK డిగ్రీ కళాశాల దేశాయిపేట. కామారెడ్డి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ



డిస్ట్రిబ్యూషన్ కేంద్రం AMC గోడౌన్ (ఎస్పీ కార్యాలయం సమీపంలో) బిచ్కుంద : ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎల్లారెడ్డి : ఎంపిడిఓ కార్యాలయం శిక్షణ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల. ఈ ఎన్నికల నిర్వహణకు PO\T : 239, APO\T : 239, OPO\T : 645,మొత్తం 1195 మంది పోలింగ్ సిబ్బంది, అదనంగా 1398 మంది రిజర్వ్ సిబ్బంది లను నియమించినట్లు సాధారణ పరిశీలకులు తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో రఘునందన్ , శివకుమార్ , కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పై అఖిలపక్ష, కుల సంఘాల సమావేశం

భిక్కనూరు ఫిబ్రవరి 02 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ సిద్ధరామేశ్వర స్వామి (స్వయంభులింగ) మహాక్షేత్రంలో సోమవారం రోజు మహాశివరాత్రి పండగకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడానికి, ప్రతి ఏటా కాముని పౌర్ణమి తర్వాత నిర్వహించే శ్రీ సిద్ధరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు(జాతర) ఏర్పాట్లపై ఆలయ అధికారులు అఖిలపక్ష కులసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. భక్తులకు సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, త్రాగు నీరు, విద్యుత్ సరఫరా వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆలయ అధికారులు సూచించారు. అలాగే ఆలయ ప్రతిష్టను మరింత పెంచేలా ఉత్సవాలను నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఇక ఆలయం కోసం పనిచేసే వతన్ దారుల వడ్రంగి,కమ్మరి, చాకలి,నాయి బ్రాహ్మణ కుల సంఘాలకు ఇచ్చే ఖర్చులను 30%శాతం మేర పెంచాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ఉత్సవాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని కులసంఘ పెద్దలు పేర్కొన్నారు, సేవలకు గౌరవం లభిస్తుందని అధికారులు తెలిపారు. అఖిలపక్ష కులసంఘాల ప్రతినిధులు కూడా ఈ నిర్ణయాలకు పూర్తి మద్దతు తెలిపారు,ఉత్సవాలు విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని



హామీ ఇచ్చారు. సమన్వయంతో ముందుకు సాగితే ఈసారి మహాశివరాత్రి, శ్రీ సిద్ధరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మరింత వైభవంగా జరుగుతాయని సమావేశంలో పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయం ఈవో శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దబచ్చగారి నరసింహారెడ్డి, నాయకులు గంగల రవీందర్, కరోల్ల రాజు, వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగారం బ్లాక్ (ఆకాంక్షిత మండలం) సమావేశం

- జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో, జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన గంగారం బ్లాక్ (ఆకాంక్షిత మండలం) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి. కిరణ్ రెడ్డి, ఐఆర్ఎస్ హాజరై మాట్లాడుతూ.. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలు, అభివృద్ధి అమలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే కార్యక్రమాలు మండల పరిధిలోనీ (12) గ్రామపంచాయతీల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (2), ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు (5), హెల్త్ సబ్ సెంటర్స్ (3), స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలు (25), సామ్ కేంద్రాలు (7), మ్యామ్ కేంద్రాలు (31)ల ద్వారా ప్రజలకు, చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన వైద్యం, సేవలు, పౌష్టిక ఆహారం, అందించాలని, నిత్యం ఆరోగ్య శిబిరాలు మాతా శిశు సంరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సేవలు కొనసాగించాలని సూచించారు. మండల పరిధిలో మండల ప్రజా పరిషత్ స్కూల్స్ (18), జడ్.పి.హెచ్.ఎస్ (1), కేజీ బీవీ (1), ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూల్స్ (3), తదితర విద్యా సంస్థలలో చదువుతున్న పిల్లలకు పక్క మెనో ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, ప్రభుత్వం నుండి కల్పించే అన్ని సౌకర్యాలు అందించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి యొక్క మానసిక, ఆరోగ్య, స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు యూనిక్ ఐడి రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖ



రైతులకు సంబంధించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్థితిగతులను బట్టి ఏ పంటలు వేస్తే రైతులు అధిక దిగుబడి లాభాలలో ఉంటారని తెలుసుకొని అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, మినిట్స్, తదితర వాణిజ్య పంటలపై దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని మౌలిక వసతులు సంపూర్ణ అభియాన్ 2.0, కార్యక్రమాలు అన్ని గ్రామాలకు టెలికాం సేవలు, రోడ్ల వసతులు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అధికారులకు తెలిపారు. క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు తీసుకుంటున్న కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయనకు వివరించారు. సమావేశం అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి గంగారం మండల క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పిసిఓ పురుషోత్తం, అన్ని జిల్లా విభాగాల అధికారులు, ఆస్పిషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపుకు బాసట



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 02, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పేదల గొంతుకగా నీతి నిజాయితికి మారుపేరుగా ఉన్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ. స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.సోమవారం బి.వై. నగర్ లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్ల భవన్ లో నిర్వహించిన సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు, మద్యం, ఓటర్లను మభ్యపెట్టడానికి కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ లు ప్రయత్నం చేస్తున్నాయని, నీతి నిజాయితీగా ప్రజా సమస్యలను ఏజెండాగా పెట్టుకొని ప్రజల కోసమే పని చేసే పార్టీగా సిపిఎం ఉందన్నారు.సిరిసిల్ల మున్సిపల్ లో ప్రశ్నించే గొంతుక, పేదల బాధలు పాలకుల దృష్టికి తీసుకెళ్ల గలిగే అవకాశం సిపిఎం అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సిపిఎం అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సిపిఎం అభ్యర్థులకు టీ. స్కైలాబ్ బాబు పార్టీ ఎన్నికల “బి“ ఫారాలు అందజేశారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న సమ్మె



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు మద్దతు కోసం ఎంపీడీవో రాజేందర్ మెజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మకు మండల అధ్యక్షురాలు సకులవ్వ కోశాధికారి బిక్షపతి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించు కోవాలని డిమాండ్ల పరిష్కారాల కోసం జాతీయ కార్మిక సంఘాలు ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని యూనియన్ కార్యవర్గం నిర్ణయించారు కావున ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో టేకుమల్ల రవి, ఎల్లవ్వ, ఇరిగి లక్ష్మి తోపాటు సిఐటియు కార్మికులు పాల్గొన్నారు

# అక్కపల్లి లో రసా బసగా మారిన గ్రామసభ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 02, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో కొన్ని నిర్ణయాలు తీసుకొని బెల్టు షాపులపై నిషేధం గ్రామం నుండి బయటకు ఇసుక కానీ మట్టి కానీ తీసుకుపోరాదని గ్రామ సభలో తీర్మానం చేశారు ఎవరైనా అక్క పెల్లి నుండి బయట విలేజ్ లకు ఇసుక తరలించినట్టు ఎవరైనా చూసి చెబితే 5000 రూపాయలు పారితోషికం ఇస్తామని గ్రామసభలో తీర్మానం చేశారు ఇసుక తీసుకెళ్లిన వారికి 50 వేల రూపాయల జరిమానా విధించనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ మాదాసు స్రవంతి బాబు ఉప సర్పంచ్ మందాటి బాబు పాలకవర్గం గ్రామ పంచాయతీ సెక్రెటరీ పవిత్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ప్రజావాణి కి 81 దరఖాస్తులు



కామారెడ్డి ,ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి కలెక్టరేట్‌లోని 25 వ నెంబర్‌లో అర్జీదారుల నుండి కలెక్టరేట్ సయీద్ అహ్మద్ మస్రూర్, ఏఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై 81 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో జిల్లా అధికారులు, ఆర్. స్వప్న, సూపరింటెండెంట్ (సి-సెక్షన్),వి. అనిల్,సూపరింటెండెంట్(ఎఫ్-సెక్షన్)తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ డైరీలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి, ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర పార్టీ ముద్రించిన టిఆర్ఎస్ డైరీలను కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సోమవారం ఆవిష్కరించారు. తన నివాసంలో పార్టీ నాయకుల సమక్షంలో డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నిరడి శంకర్ నల్లవెల్లి అశోక్.కుంభల రవి. బలవంతరావు.పాత హనుమాన్లు.రాజా గౌడ్ అందాల రమేష్. సర్పంచ్ చిందం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ' గ్రామీణ భాగస్వామ్యం పై విద్యార్థుల అవగాహన'



సదాశివనగర్, ఫిబ్రవరి2(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్యంపై అంచనా కార్యక్రమాన్ని సోమవారం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని సామాజిక-ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయం, ఉపాది అవకాశాలు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి విలువైన సూచనలు ,అభిప్రాయాలు సేకరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సుబ్బారావు,ఉప సర్పంచ్,పంచాయతి కార్యదర్శి, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొని విద్యార్థులకు సహకారం అందించారు.గ్రామీణ సమస్యలను అవగాహన చేసుకొని,పరిష్కార మార్గాలను గుర్తించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా నిలిచిందని అన్నారు.

## సారీ ఫంక్షన్ లో పాల్గొన్న సర్పంచ్ మల్లేష్,



ఆమనగల్లు ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జిల్లా జంగారెడ్డి పల్లి గ్రామం వాస్తవ్యులు పబ్బతి తెస్తా రమేష్ వాళ్ళ కూతురు శారి ఫంక్షన్ లో పాల్గొన్న సర్పంచ్ మల్లేష్ మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైల గౌడ్. ఈసారి ఫంక్షన్ లో పాల్గొన్న మోహన్ రెడ్డి తిరుపతి యాదయ్య రఘురాములు మల్లేష్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల అధికారం అభివృద్ధి ఆత్మగౌరవమే లక్ష్యం





- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నోపా క్యాలెండర్ ఆవిష్కరణకు అపూర్వ స్పందన
- ఎలమందల కృష్ణ ప్రసాద్ నోపా అధ్యక్షులు

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 02( తెలంగాణ పత్రిక)

నాయి బ్రాహ్మణులు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణిస్తూ సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించాలనే లక్ష్యంతో నోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజల్లో విస్తృత చైతన్యాన్ని నింపుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, ఇల్లందు, భద్రాచల పట్టణాల్లో నోపా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నోపా అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాలకు నాయి బ్రాహ్మణ సమాజం నుంచి అపూర్వ స్పందన లభించింది. పాల్వంచలో తూముల సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి అన్నపురెడ్డి ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవం, ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం నోపా చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సమాజ సంక్షేమం కోసం సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నోపా ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ, గత పదమూడు సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవానికి ప్రతీకగా క్యాలెండర్ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ క్యాలెండర్ ద్వారా వివిధ రంగాల్లో స్థిరపడిన నిపుణులతో సమన్వయ సంబంధాలు ఏర్పడుతూ, జాతి పురోభివృద్ధికి బలమైన పునాది పడుతోందన్నారు. ఇల్లందులో పట్టణ అధ్యక్షులు అవుదుర్తి నవీన్ అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జి.వి. భద్రం మాట్లాడుతూ, వివిధ రంగాల్లో స్థిరపడిన యువత నాయి బ్రాహ్మణ సమాజ అభివృద్ధి కోసం నోపా ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భద్రాచలంలో పట్టణ అధ్యక్షులు వల్లోజు కుమారస్వామి అధ్యక్షతన భద్రాద్రి ఆలయ సమీపంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ఘనంగా సన్మానించి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నోపా బాధ్యులు జంపాల యాకయ్య, తక్కెళ్లపల్లి వీరభద్రం, నెలపోగుల దుర్గయ్యతో పాటు నాయి బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు మాదారపు వెంకటేశ్వర్లు, పుల్లారావు, చందర్లపాటి సైదులు, స్వరాజ్యం, మంత్రి, మణికుమార్, మహేష్, గుడివాడ శ్రీనివాస్, ఉదయ్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణుల ఐక్యత, అధికారం, ఆత్మగౌరవమే లక్ష్యంగా నోపా చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పలువురు అభిప్రాయ పడ్డారు

# నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలి

- రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలి
- ఆర్.డబ్ల్యూ.ఎస్ స్వప్న

నార్సింగి ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణ కోసం సమ్మర్ స్పెషల్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా సోమవారం శంకాపూర్ తాండాలను సందర్శించినట్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు రాబోయే ఎండా కాలంలో నీటి కొరత నివారణ కోసం ప్రత్యేక కార్యమాన్ని ఈ నెల 2 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలను సందర్శించి మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు లీకేజీ లు ఉన్నాయా ఏమైనా చర్యలు తీసుకోవాల్సి ఉందా అన్న విషయాన్ని పరిశీలిస్తున్నామని నీటి ఎద్దడి నివారణ కోసం అవసరమైన చర్యల పై నివేదికను తయారు చేసి తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలు కూడా రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిని నీటి వనరులను వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసు



కురావాలని పరిష్కరిస్తామని ఆర్.డబ్ల్యూ.ఎస్ స్వప్న అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ సింగ్, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యుడు కేవ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్,తదితర నాయకులు, తాండ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన అక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం: రాజ్యసభలో కిషన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

తాడిచెర్ల-1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. 2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల-1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఉత్సవానికి సిద్ధమవుతున్న ఖండేరాయ మహాలయం

**- వేలాదిమంది దర్శించుకునే విధంగా సకల ఏర్పాట్లు**

సదాశివ్ నగర్ ,ఫిబ్రవరి 2, (తెలంగాణ పత్రిక)



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ఖండేరాయ ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు గ్రామస్థులు తెలిపారు. బుధవారం ఉదయం 9గంటలకు పుణ్యాహవచనం,ధ్వజారోహణం మండపపూజ, గురువారం మూలవిరాట్‌కు సహస్ర పూజ,బోనాల ఊరేగింపు, గురువారం దేవతాపూజా ఖండేరాయ మాండాళ్లమ్మ కల్యాణం, శుక్రవారం అగ్ని గుండాలు రథోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలందరు పాల్గొని స్వామి వారి సేవకు పాత్రులు కావాలని తెలిపారు.ఉత్తునూర్ గ్రామంలో వెలిసిన ఖండేరాయ మాండాళ్లమ్మ దేవాలయం భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. నిజామాబాద్ నుంచి కామారెడ్డి జిల్లాలా మధ్య జాతీయ రహదారికి 4కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆలయ వార్షికోత్సవానికి అనేక గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు.అందుకు తగిన ఏర్పాట్లను గ్రామపెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ గర్భగుడిలో ఒకే పట్టముపై రెండు లింగాలను ఉండటం ఆలయ ప్రత్యేకత గుర్తింపు లభిస్తుంది.రాతి కట్టడంతో ఉన్న ఈ ఆలయాన్ని విరాళాలు సేకరించి గ్రామస్థులు పునఃనిర్మాణం చేశారు.ఆలయంలో ప్రతీ సోమవారం అర్చకులు క్రమం తప్పకుండా అభిషేకాలు,అర్చనలు నిర్వహిస్తుంటారు.ప్రతీ ఏటా మాఘ బహుళ విధియ నుంచి ఈ ఆలయ వార్షికోత్సవ వేడుకలు 4 రోజుల పాటు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఖండేరాయ మాండాళ్లమ్మ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. బుధవారం నుంచి జరిగాయి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామస్తులు ఆలయాన్ని వస్త్రాబు చేశారు. వేలాదిమంది దర్శించుకునే ఈ ఆలయంను విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.చివరి రోజు భక్తులకు మహా అన్నదానం కొరకు ఏర్పాట్లను చేస్తున్నారు.

## మహాజాతరలో లక్షల మందికి అత్యవసర సేవలు. బైక్,108 అంబులెన్స్ లతో అతి చేరువలో ప్రధమ చికిత్స అందించి వేల మంది ప్రాణాలు కాపాడి, అధికారుల

**- ప్రజల అభినందనలు పొందిన సంస్థ .**

**- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి శివ కుమార్ పర్యవేక్షణ ,లక్షల మందికి సేవలు.**

ఏటూరునాగారం(మేడారం) ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:






తెలంగాణ కుంభ మెలగ పేరు గాంచి,ఆసియా ఖండంలోనే అది పెద్ద గిరిజనుల మహాజాతర గా, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ఇలా వేల్పులాగా, తెలంగాణ సంస్కృతి క సంప్రదాయాలు ఉట్టి పడేలా,దేశ విదేశాలకు సైతం తెలంగాణ ఉనికిని చాటేలా గర్భ గుడిలేదు,తలుపులు లేవు,ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రెండు నెలలుగా ఏకధాటిగా నిత్యం లక్షల మంది భక్తులు మొక్కులు తీర్చుకునే జాతర సమ్మక్క,సారక్క మేడారం మహా జాతర ఎటు చూసినా రోడ్లు, ట్రాఫిక్ జామ్ తో కిక్కిరిసిపోవడం, కనీసం నడవడానికి కూడా రోడ్డు సరిపోక కోట్లాది మంది,తెలుగు రాష్ట్ర ప్రజలే కాక,పక్క రాష్ట్రాల ప్రజలు సైతం తండోపతండాలుగా వచ్చి మొక్కులు తీర్చుకునే గిరిజన పండుగ మహా జాతర. ఇంతటి మహా జాతరలో భక్తుల అత్యవసర సేవలు కీలకం.

**ఆపద్బాంధవులుగా నిలిచిన బైక్ అంబులెన్స్,108 సేవలు.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం జాతర నిర్వహణ పనుల్లో దాదాపు మూడు కోట్ల మంది భక్తులు వస్తారని చేసిన ఏర్పాట్లకు అనుగుణంగానే సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చి వనదేవతలను దర్శించుకున్నారు, అయితే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అత్యవసర సేవలు వచ్చిన ఎదుర్కొని ఎలాగైనా సేవలు అందించాలని ఈ ఏం ఆర్ ఐ జీవీకే సంస్థ ఇంతటి మహా జాతరలో రద్దీగా ఉంటుందన్న విషయాన్ని గమనించి 40 బైక్ అంబులెన్స్ లతో జాతర నలుమూలల సమాచారం వచ్చిన ప్రతిచోటకి వెళ్లి ప్రథమ చికిత్స అందించాలని ఏర్పాటు చేశారు,ఈ జాతరలో ఈ బైక్ అంబులెన్స్ తో సుమారు 6 వేలకుపైగా ప్రమాద బాధితులకి అత్యవసర సేవలు అందించి ఊపిరి పోశారు.

**30 అంబులెన్స్ ,వాకీటాకీలతో వేగవంతమైన సేవలు.**

జాతర ప్రాంగణం సుమారు ఎటు చూసినా 20 కిలోమీటర్ల పొడవు రద్దీ అణువణువున రోడ్డు ప్రమాదాలు, కలుషిత వాతావరణం దుమ్ము,ధూళి జ్వరం, శ్వాసకోశ బాధితులు,మూర్ఛ, విష పురుగులు కాటుకు గురైన వేల మందికి ప్రథమ చికిత్స అందించడంలో అగ్రస్థానంలో నిలిచిన అంబులెన్స్ సేవకులు, సమ్మక్క సారక్క గద్దెల వద్ద కొబ్బరి చిప్పలు, బెల్లం గడ్డలు విసిరేసి క్రమంలో వేల మందికి తలలు పగిలి, క్యూ లైన్లో సొమ్మసిలి పడిపోయిన క్షతగాత్రులకు ప్రాణవాయువు అందించి ఊపిరి పోశారు ,ప్రాణ దాతలుగా నిలిచారు. స్థానికంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో 40 పడకల వైద్య శిబిరంలో అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను చేర్చడంలో వేగంగా, మెరుగైన వైద్య సేవలు అందించి జిల్లా ఆసుపత్రులకు మేమున్నాం అని ఎంతోమందికి చికిత్స అందిస్తూ తరలించిన ఘనత 108 లకే దక్కుతుందని జాతరకు వచ్చిన భక్తులు,అధికారులు కొనియాడారు.

**ఇంతటి సేవలకు ప్రతిఫలం,గత జాతర అనుభవమే.ప్రోగ్రామ్ మేనేజర్ డైరెక్షన్ నే.**

దాదాపు రెండు జాతరలు నిర్వహించి సుమారు 150 మంది పూర్తి స్థాయి శిక్షణ తీసుకొని అత్యవసర సేవల్లో ప్రతిబ కనబర్చిన సిబ్బందిని ఈ జాతరలో విధులకు తీసుకొచ్చి 24 గంటలు సూచన సలహాలు ఇస్తూ జాతర మారుమూల ప్రతి చోట అత్యవసర సేవలు అందించాలనే ఆలోచనతో రద్దీగా ఉండి ఏ ప్రాంతంలో అయితే ప్రమాద సమాచారం అందుతుందో అక్కడ సిగ్నలింగ్ పా ను సెలెక్ట్ చేసి అక్కడ ఒక బైక్ అంబులెన్స్,ఒక 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేసి ప్రతి కేసుని చేధించడానికి సిద్ధంగా ముందస్తుగా ఏర్పాటు చేసుకున్న విధానమే ప్రతి ఫలించింది. ఇంతటి మహా జాతరలో ఇంత మందికి సేవలు అందించిన బైక్ అంబులెన్స్, 108 అంబులెన్స్ సేవలకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రభుత్వం అభినందించడమే కాకుండా ప్రతి బాధితుడు దేవుళ్ళుగా వచ్చి కాపాడారని చర్చికుంటున్నారు.

## కుక్క కాటు నివారణకు వేసిన ఇంజెక్షన్ వికటించి బాలుడు మృతి

కామారెడ్డి, ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కుక్క కాటు నివారణకు వేసిన ఇంజెక్షన్ వికటించడంతో రెండున్నరేళ్ల బాలుడు మృతి చెందగా, ఆగ్రహానికి గురైన తల్లిదండ్రులు, కుటుంబీకులు ఆస్పత్రిలో ఆందోళనకు దిగిన ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) లో ఆదివారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కామారెడ్డి మండలం కొట్టాలపల్లి గ్రామానికి చెందిన అర్చనరమేష్ దంపతులు ఇటీవల కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గత నెల 25న ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో రెండున్నరేళ్ల కుమారుడు క్రితిక్ ను కుక్క కరిచింది. దీంతో వెంటనే కామారెడ్డి జీజీహెచ్ కు తీసుకురాగా, వైద్యుల సూచన మేరకు కుక్క కాటు నివారణకు సంబంధించి వరుసగా రెండు డోసుల ఇంజెక్షన్లు వేశారు. మూడవ డోస్ ఇంజెక్షన్ కోసం ఆదివారం తల్లిదండ్రులు చిన్నారిని జీజీహెచ్ కు తీసుకువచ్చారు. అయితే మూడవ డోస్ ఇంజెక్షన్ తీసుకున్న వెంటనే చిన్నారి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పరిస్థితి విషమించడంతో వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ వైద్యులు పల్స్ పడిపోయిందని, చలనం లేదని తెలిపారు. అనంతరం తిరిగి జీజీహెచ్ కు తీసుకువచ్చినప్పటికీ అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురైన కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో జీజీహెచ్ కు చేరుకుని ఆస్పత్రిలో ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యమే చిన్నారి మృతికి కారణమని ఆరోపిస్తూ ఆస్పత్రి ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. ప్రాణం పోయినప్పుడు ఎవరైనా ఆవేశానికి గురి కావడం సర్వసాధారణం ఆసుపత్రి సిబ్బంది వైద్యులు చికిత్సలు చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు శ్రద్ధ వహించి చికిత్సలు చేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పారిశుద్ధ కార్మికులకు శానిటేషన్ సరుకులు అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి తోపాటు పాలకవర్గం ఆధ్వర్యంలో శానిటేషన్ సబ్బులు నూనె బెల్లం కంఫర్ట్ లను పారిశుద్ధ సిబ్బందికి అందజేశారు అనంతరం సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ సఫాయి కార్మికులు శానిటేషన్ సరుకులు నిత్యం వాడుకుని అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా ఉండడం కోసం సరుకులు అందజేయడం జరిగిందని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కామారెడ్డిలో చెత్త సంచిలో శవంలాభ్యం

కామారెడ్డి , ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో సంచిలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. సగం మృతదేహాన్ని దుండగులు కట్టి చెత్తకుప్పలో పడేశారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని సీఎస్ఐ చర్చి సమీపంలోని చెత్త కుప్పలో చెత్త కాగితాలు ఏరుకునే వారికి గోనె సంచిలో నుంచి కాళ్లు కనిపించాయి. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గోనె సంచిని తెరిచి పరిశీలించగా.. తల నుంచి నడుం భాగం వరకు లేకుండా నడుం నుంచి కాళ్ల వరకు మాత్రమే ఉన్న సగం మృతదేహం లభించింది.

## యాప్ ద్వారా యూరియా విక్రయాలు

**- పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ**



నర్సంపేట ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ నర్సంపేట ప్యాక్స్ లో ఎరువుల యాప్ ద్వార యూరియా విక్రయాలను పరిశీలిచారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఎరువుల యాప్ ఎలా ఉందీ అని అక్కడ ఉన్నా రైతులను అడిగితెలుసు కున్నారు. సెల్ ఫోన్ ఉపయోగించే ప్రతి రైతు ఎరువుల యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని యూరియా బుక్ చేసుకోవాలి. ఫోన్ అందుబాటులో లేని రైతులు ప్యాక్స్ కానీ ప్రైవేట్ షాప్ కి కానీ వారి ఆధార్ కార్డ్ తీసుకుని వెళితే అక్కడ ఉన్నా ఏఈవో కానీ వాలెంటర్ మీకు బుకింగ్ చేసుకోవడంలో సహాయం చేస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్ ఏఈవోలు త్రివేణి వినయ్కర్ సొసైటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## యాదవుల మనోభావాలను దెబ్బ తీస్తే సహించేది లేదు.

**- అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు కృష్ణకాంత్ యాదవ్ సోమారం రోజున పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ యాదవుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని హెచ్చరించారు ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడానికి తీవ్రంగా ఖండించారు. దిష్టిబొమ్మకు గొర్రె తలకాయను పెట్టి మా యాదవులను అవమానపరిచారని, యాదవుల ఆత్మ అభిమానం దెబ్బతీసే విధంగా బిఆర్ఎస్ నాయకుల వ్యవహరించారని యాదవ జాతికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. యాదవుల జోలికి ఎవరైనా వస్తే తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా కృష్ణకాంత్ యాదవ్ హెచ్చరించారు.

## చెత్తకుప్పకు నిప్పంటిస్తే ట్రాన్స్ఫార్మర్కు తాకిన మంటలు నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

కామారెడ్డి, ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



చెత్తకుప్పకు నిప్పు పెట్టడంతో ట్రాన్స్ఫార్మర్కు మంటలు తాకి విద్యుత్ సరఫర నిలిచిపోయింది. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని శ్రీరాంనగర్లో స్థానికుల కథనం ప్రకారం కామారెడ్డి పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలోని రైల్వే ట్రాక్ పక్కన చెత్తకుప్పకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్కు మంటలు వ్యాపించాయి. దాంతో కాలనీలో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే అప్రమత్తమైన విద్యుత్ అధికారులు ఆఘమేఘాల మీద పునరుద్ధరణ పనులు చేపట్టారు.

## సంగారెడ్డి ఎన్నికల మున్సిపల్ అభ్యర్థుల ప్రచారం జోరు



సంగారెడ్డి ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక) న్యూస్....

సంగారెడ్డి పట్టణంలోని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మరో వార్డు అభ్యర్థి ఎండి కాజా నమాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని కోరు. భారత దేశంలో కెల్లా కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీ అని అలాంటప్పుడు అన్ని పథకాలు పెట్టినా పార్టీని దెబ్బతీయకుండా గెలిపించుకోవడమే మన లక్ష్యమని తెలపడం జరిగిన. ప్రతి మనిషి తినే పని గానీ ఏ పని చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పని అని ఎండి కాజా నవాజుద్దీన్ తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కోరుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఈ యొక్క ఆరో వార్డు అభ్యర్థి ఎండి కాజా నవజ్యోతి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఓటు వేయాలని ఆయన సూచించారు. తెలంగాణ ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే గాని టీఆర్ఎస్ వాళ్లు చేస్తున్నటువంటి తప్పుడు ప్రచారాలను వడగట్టి కాంగ్రెస్ పార్టీని గట్టిగా గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేస్తుందని ఆయన తెలపడం జరిగినది ఇంటింటి ప్రచారంలో జరిగిన సభ సమావేశాలలో ప్రజల అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెబుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు ఏ పార్టీ కూడా చేయలేదని ఆయన కంటపదంగా చెప్పారు. ఇలాంటి అప్పుడు తప్పకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన సూచించారు.

## బిహెచ్ఇఎల్ నుంచి గోవాకు రాజధాని ఏసీ ప్రత్యేక బస్సు




పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో బిహెచ్ఇఎల్ డిపో నుంచి గోవాకు రాజధాని ఏసీ ప్రత్యేక బస్సు సర్వీసును ఈ నెల 25న నిర్వహించను న్నారు. ఈ సర్వీస్ బిహెచ్ఇఎల్లింగంపల్లి నుంచి బయలుదేరి కుక్కి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం (ఉడిపి), మురుడేశ్వర ఆలయం మీదుగా గోవా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం మార్చి 1న ఉదయం 6 గంటలకు గోవా నుంచి ప్రారంభమై ఎంజీబీఎస్ మీదుగా లింగంపల్లి చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసుకు ప్రయాణ రుసుము రూ.5,130 గా నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రయాణికులు టికెట్ బుకింగ్ కోసం www.tgsrtcbus.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చని సూచించారు. సర్వీస్ నంబర్ 97788.

# నిద్రపోతున్న నిఘ నేత్రాలు పట్టించుకోని పోలీసు అధికారులు

– ప్రజలకు రక్షణ కరువు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2: బోధన్ మండలం:

బోధన్ పట్టణంలో నిఘా వ్యవస్థ పూర్తిగా విఫలమవడంతో చోరీలు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల, పట్టణ శివారుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం పనిచేయడం లేదని తెలుస్తోంది. వాటి పనితీరును పర్యవేక్షించడంలో పోలీసులు విఫలమవుతున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి . లక్షకు పైగా జనాభా, సుమారు 17,500 ఇండ్లు ఉన్న బోధన్ పట్టణంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. బోధన్ మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దుల్లో ఉండటంతో భద్రత మరింత కీలకంగా మారింది. గడచిన 15 రోజుల క్రితం రెండు బంగారు దుకాణలలో చోరీ కల కలం రేపింది. ఈ ఘటన లో 34 తులాల బంగారం, 15 కిలోల వెండి, లక్ష రూపాయల నగదు చోరీకి గురైనాయి.అంతేకాకుండా ద్విచక్ర వాహనాలు చోరీకి గురై, మంజీర నదిలో లభ్యమైన ఘటనలు కూడా ఉన్నాయి పట్టణంలోని రకాస్ పేట్, వెంకటేశ్వర కాలనీ, సరస్వతి నగర్, శక్కర్ నగర్ తదితర కాలనీల్లో అనేక చోరీ కేసులు నమోదయ్యాయి. కాలనీలు, వాణిజ్య సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నప్పటికీ, చోరీలు మాత్రం ఆగడం లేదు.



పదుల సంఖ్యలో కేసులు నమోదవుతున్నా, ఒకటి రెండు కేసులు మాత్రమే ఛేదించి చేతులు దులుపు కుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోనూ, పట్టణ శివారుల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనిచేసేలా చర్యలు తీసుకుంటే చోరీలను అరికట్టవచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలు పనిచేసేలా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# రైతులందరూ 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ద్వారానే యూరియా పొందాలి

– జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ

పరకాల గీసుకొండ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

ఈ యాసంగి సాగు కాలంలో రైతులకు యూరియా కొరత లేకుండా, క్యూ లైన్ల ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ,(ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్) సోమవారం రోజు నుంచి వరంగల్ జిల్లా రైతులకు అందుబాటులోకి వచ్చిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే టప్పుడు రైతులు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యవిషయాలు, యాప్ డౌన్లోడ్: రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ను తమ స్మార్ట్‌ఫోన్‌లలో డౌన్లోడ్ చేసుకోవాలి. నమోదు: మొబైల్ నంబర్ ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి, పట్టాదారు పాస్‌బుక్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా వివరాలు నమోదు చేయాలి. స్టాక్ తనిఖీ: యాప్‌లో జిల్లా, మండలం ఎంచుకుంటే సమీపంలోని సొసైటీలు లేదా ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వ వివరాలు కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్: రైతు తన సాగు విస్తీర్ణం, పంట రకం ఆధారంగా కావాల్సిన బస్తాల సంఖ్యను ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవాలి. గడువు: బుకింగ్ చేసుకున్న తర్వాత ఒక ఐడి నంబర్ వస్తుంది. బుక్ చేసిన 24 గంటల లోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలి. లేనిపక్షంలో బుకింగ్ రద్దవుతుంది. విడతల వారీగా: భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియాను విడతల వారీగా (15 రోజుల వ్యవధిలో) పొందే వెసులుబాటు ఉంది. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లేదా ఎరువుల దుకాణాల వద్ద ఉండే వాలంటీర్ల సహాయంతో తమ బుకింగ్ పూర్తి చేసుకోవచ్చు. కౌలు రైతులు కూడా ఆధార్ ద్వారా ఈ సదుపాయాన్ని పొందవచ్చున్నారు. జిల్లాలోని ఎరువుల డీలర్లు ఎవరూ కూడా యాప్ బుకింగ్



లేకుండా నేరుగా విక్రయించరాదని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి కె. అనురాధ ఊకల్ సొసైటీ వద్ద వున్న రైతులతో మాట్లాడి రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా ఈ యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వడం వల్ల సమయం అదా అవ్వడమే కాకుండా అవసమున్నన్ని బ్యాగ్స్ క్యూ లైన్లో నిలబడకుండా తీసుకోగలుగుతున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేసారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని మండల వ్యవసాయ అధికారి ఎంఏఓ లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని ఏఈఓ సంప్రదించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి. హరి ప్రసాద్, ఏఈఓ శివలీల ఊకల్. ఎఫ్ ఎస్ సి ఎస్ , సీఈవో రమేష్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి,పి. హరి ప్రసాద్ బాబు,గీసుగొండ

# హంగార్గ అంగన్వాడి కేంద్రాలలో ఏకరూప దుస్తులు పంపిణి

పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2.

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామంలో, బిసి కాలనీ గుట్ట అంగన్వాడి కేంద్రాలలో స్థానిక సర్పంచ్ ఉదయభాస్కర్ వార్డ్ మెంబర్ రాజేశ్వరి చేతుల మీదగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేపట్టే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారంతో పాటు పాలు గుడ్లు, బాలమృతం బాలింతలకు మధ్యాహ్న భోజనం గుడ్లను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు చిన్నారులను ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చే విధంగా తల్లులను ప్రోత్సహించాలని టీచర్లను ఆదేశించారు అంగన్వాడి కేంద్రం ద్వారా చదివిన చిన్నారులు గ్రామాలలో ఉన్న ప్రైమరీ పాఠశాలకు భయపడకుండా వెళ్తారని అన్నారు అంగన్వాడిలో చదువుకున్న చిన్నారులు ప్రభుత్వ



పాఠశాలలో ఉత్తీర్ణత సాధించి మంచి ఉద్యోగాలు సాధిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ వార్డు మెంబర్ రాజేశ్వరి అంగన్వాడి టీచర్లు స్వరూప శారద చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల పై కలెక్టర్ 'నజర్'


– బుధవారం సర్వేకు రంగం సిద్ధం,తేదీ:04;02;2026

భిక్కనూరు ఫిబ్రవరి 02 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభు లింగం మహాక్షేత్రం స్థానిక ఆలయానికి చెందిన సర్వే నంబర్1070 లోని భూమి వివాదాలకు ముగింపు పలికేందుకు జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు జారీచేశారు.ఈ నెల 4వ తేదీ, బుధవారం నాడు సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా సర్వే విభాగం అధికారులు ప్రకటించారు. సర్వే నంబర్ 1070లో ఆలయానికి సంబంధించి సుమారు నాలుగు ఎకరాల భూమి ఉంది. అయితే, ఇదే సర్వే నంబర్‌లో కొందరు వ్యక్తులు పట్టాదారులుగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆలయ భూమి మేర ఎంత? పట్టాదారుల భూమి పరిధి ఎక్కడి వరకు ఉంది?అక్రమ ఆక్రమణలు ఏవైనా జరిగాయా?అనే విషయాలను తేల్చడానికి ఈ సర్వే అత్యంత కీలకం కానుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది.సంబంధిత పట్టాదారులందరికీ ఇప్పటికే ముందస్తు నోటీసులు అందజేసినట్టుగా సమాచారం.సర్వే రోజున పట్టాదారులు తమ వద్ద ఉన్న అసలు పత్రాలతో సిద్ధంగా ఉండాలని అధికారులు ఆ నోటీసులు స్పష్టం చేశారు. సర్వేలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా,సరిహద్దులను పక్కాగా నిర్ధారించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు అందాయి.

**భక్తుల డిమాండ్ ఏంటి?**

కేవలం ఒక సర్వే నంబర్‌కే పరిమితం కాకుండా,ఆలయానికి ఉన్న మొత్తం భూములను సర్వే చేయించాలని భక్తులు మరియు స్థానికులు కోరుతున్నారు. "చాలాచోట్ల ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. కేవలం 1070 నంబర్‌లోనే కాకుండా,ఆలయానికి చెందిన ప్రతి గజం భూమిని సర్వే చేసి, రక్షణ


Office of the District Survey and Land Records Kamareddy

No A1/ 378 /2025

Dated 29-01-2026

NOTICE

Sub:- Demarcation – Demarcation of Sy. No. 1070 Situated at Bhiknoor village and Bhiknoor Mandal – Demarcation Date is fixed on 4-2-2026 – Notices issued – Regarding.

Ref:- A/o. Executive officer Siddi Rameshwara Swamy Temple Bhiknoor dated 10-9-2025.

(---ooo---)

The Demarcation of Sy. No. 1070 Situated at Bhiknoor village and Mandal demarcation date is fixed on 4-02-2026 at 11.00AM. Therefore the pattadars and side pattadars are hereby requested to attend the spot on the above date and time along with relevant documents during the execution of demarcation of said Sy. No.

The concerned Deputy Inspector of Survey and Mandal Surveyor should be attend the spot without fail with relevant records, e.t.c.,

INSPECTOR OF SURVEY
DISTRICT SURVEY AND LAND RECORDS
KAMAREDDY
INSPECTOR OF SURVEY
DIST. SURVEY & LAND RECORDS
KAMAREDDY

1) Copy to Executive Officer SSRST Bhiknoor for information
2) Copy to the Tahsildar, Bhiknoor for information
3) Copy to Mandal Surveyor Bhiknoor
4) Copy to Siddagiri Sadha Shiva Mahanthu S/o Rajamouli Mahanthu
5) Copy to Thati Pochaiah S/o Lachaiah
6) Copy to Bandi Ramulu S/o Balaiah
7) Copy to G Sathaiah S/o Balaiah
8) Copy to Bandi Veeraiah S/o Ramaiah
9) Copy to Smt M Venkavva S/o Bhoomaih
10) Copy to B Bhagyamma W/o Malliah
11) Copy to G Gundeamma W/o Balaiah

కంచె ఏర్పాటు చేయాలి." – స్థానిక భక్తుల అభిప్రాయపడుతున్నారు. బుధవారం జరగబోయే ఈ సర్వే ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇది కేవలం భూమి కొలత మాత్రమే కాదు, ఆధ్యాత్మిక ఆస్తుల రక్షణకు సంబంధించిన అంశం కావడంతో జిల్లా యంత్రాంగం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం

- పెద్ద గూడూరు మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ నిరసన కార్యక్రమం
- పెద్దగూడూరు మండల కేంద్రంలో కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపిన డిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో 2026:–కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, సోమవారం రోజున పెద్ద గూడూరు మండల కేంద్రంలో డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బానోత్ దేవేందర్ నేతృత్వంలో కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేశారు. కళ్లు మూసుకుని బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్ హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. మొత్తం కేంద్ర బడ్జెట్ రూ.53.47 లక్షల కోట్లలో విద్యారంగానికి కేవలం రూ.1,39,289 కోట్లు మాత్రమే, అంటే 2.6 శాతం నిధులే కేటాయించడం తీవ్రమైన అన్యాయమని విమర్శించారు. ఇందులో పాఠశాల విద్యకు రూ.78,572 కోట్లు, ఉన్నత విద్యకు రూ.50,078 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్‌కు రూ.41,250 కోట్లు కేటాయించినప్పటికీ, ఆ పథకం లక్ష్యాలు నెరవేరే పరిస్థితి లేదని అన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం అసాధ్యమని, విద్యాసంస్థల్లో లింగ, సామాజిక అంతరాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అంగన్వాడీలు, పీఎం– శ్రీ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి కీలక రంగాలకు సరిపడా నిధులు లేవని తెలిపారు. టాయిలెట్లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా ఈ బడ్జెట్‌తో సాధ్యం కాదన్నారు. నూతన జాతీయ విద్యా విధానం2020 పేరుతో ఏఐ ఇంటిగ్రేషన్, డిజిటల్ ఇన్‌ఫ్రా, స్కిల్ డెవలప్‌మెంట్, వృత్తి నైపుణ్య కోర్సులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, కార్పోరేట్ కంపెనీల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులు తయారు చేసే ప్రయత్నం




జరుగుతోందని ఆరోపించారు. కోఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం దేశ జీడీపీలో 6 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో డ్రాపౌట్స్, లెర్నింగ్ గ్యాప్స్ రోజురోజుకు పెరుగుతున్నాయని, అవసరమైనంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం, ఉపాధ్యాయ శిక్షణ, విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు నిధుల కొరత ఉందని తెలిపారు. కేంద్ర విశ్వవిద్యాలయాలు మౌలిక సదుపాయాల లేమితో కునారిల్లు తున్నాయని విమర్శించారు. 10 వేల మెడికల్ సీట్లు పెంచుతామని ప్రకటించినప్పటికీ, ఎన్టీఏ నిర్వహించే నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, వైద్య, విద్య సంపన్న వర్గాలకే పరిమితమవుతోందని అన్నారు. ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థలు గ్రామీణ విద్యార్థులకు అందుబాటులోకి రావాలని డిమాండ్ చేశారు. పీఎంఉష పథకం కింద మంజూరైన ఇంటిగ్రేటెడ్ లేడీస్ హాస్టల్స్ బడ్జెట్ లేక మధ్యలోనే ఆగిపోయాయని, డిజిటల్ విద్య నిర్ణయాలు గ్రామీణ పట్టణ విద్యార్థుల మధ్య డిజిటల్ డివైడ్‌ను మరింత పెంచుతున్నాయని అన్నారు. గతంలో కేటాయించిన బడ్జెట్ లోనూ 20 నుంచి 30 శాతం నిధులు ఖర్చు చేయలేదని, బడ్జెట్ కేటాయింపులు పేపర్లకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్య ప్రకాష్, భూక్య శ్రీకాంత్, గుగులోతు శివవర్మ, మండల నాయకులు గణేష్, నవీన్, చంటి, శేఖర్, రేవంత్, విక్రమ్, వినయ్, మురళి, వెంకట్, సారం తదితరులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులకు బి ఫాంముల పంపిణీ

పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తొర్రూరు మున్సిపాలిటీలోని 16 వార్డులకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీఫాంములను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అభ్యర్థులకు బీఫాంములు అందజేసి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూడ తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని కోరారు. అనంతరం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. అభ్యర్థులందరూ



సమర్థవంతమైన ప్రచారం నిర్వహించి విజయాన్ని సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఈ ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయమని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# వరద కాలువ నుండి అక్రమ మట్టి, మొరము తవ్వకం

- రహదారులు ధ్వంసం
- జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి!

మేడిపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం, కొండాపూర్ మరియు ఇలాయతాబాద్ గ్రామాల పొలిమేరలలో ఉన్న వరద కాలువల నుండి మొరము మట్టిని అక్రమంగా తవ్వి, తరలిస్తున్న అక్రమ వ్యాపారం గత కొన్ని నెలలుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. గ్రామాల వరద కాలువల నుండి ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా, టిప్పర్ లారీల ద్వారా ప్రతి రోజు రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజాము 5 గంటల వరకు మొరము మట్టిని ఇతర గ్రామాలకు అక్రమంగా తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ అక్రమ రవాణా మరింత పెరిగిపోతోంది. ఈ అక్రమ మట్టి తరలింపుల వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా బరువైన టిప్పర్ లారీల రాకపోకల కారణంగా గ్రామీణ రహదారులు పూర్తిగా ధ్వంసమై, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వరద కాలువల సహజ నిర్మాణం దెబ్బతిని, రాబోయే కాలంలో వరద ముప్పు పెరిగే పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి చెందిన మట్టి వనరులు అక్రమంగా తరలిపోవడంతో, భవిష్యత్తులో అభివృద్ధి పనులకు మట్టి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, ప్రజల జీవనంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ అక్రమ మట్టి తవ్వకం మరియు రవాణా చర్యలు మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్1957, తెలంగాణ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్1966, పర్యావరణ పరిరక్షణ చట్టం1986 వంటి చట్టాలకు స్పష్టంగా విరుద్ధంగా ఉన్నాయి. ఈ విషయమై ఇప్పటికే మేడిపల్లి ఎం.ఆర్.ఓ. మరియు మేడిపల్లి పోలీస్ టౌన్ స్టేషన్ ఫిర్యాదు



చేయడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అందువల్ల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, అక్రమ మట్టి తవ్వకం మరియు రవాణాను తక్షణమే నిలిపివేయాలని,అడిషనల్ ఆఫీసర్ హకీమ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు, బాధ్యుల పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ధ్వంసమైన గ్రామీణ రహదారులను పునరుద్ధరించాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ఎద్దండి భూమయ్య. ఎదలాపురం దుబ్బరాజం. పిట్టల నారాయణ .విన్న మహేష్. ఎదలాపురం గంగారాజం. చేన్న విశ్వనాథం .కల్లెడ రాజన్న. శ్రీ గాదె దేవదాస్.పారకొండా గంగాధర్.గ్రామ ప్రజలు. భారత కమ్యూనిస్టు పార్టీ కొండాపూర్ శాఖ,గ్రామ వికాస ఐక్యవేదిక కొండాపూర్ గ్రామం, మేడిపల్లి మండలం.

# 50వ డివిజన్ ఎస్టీ మహిళా హాస్టల్‌లో ఓటర్ ఐడి పరిశీలన కార్యక్రమం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఈరోజు 50వ డివిజన్ పరిధిలోని ఎస్టీ మహిళా హాస్టల్‌లో బూత్ నంబర్ 114కు సంబంధించి బూత్ లెవల్ ఆఫీసర్ అధికారులు ఓటర్ ఐడి పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీ.నా.నా అధికారులు, 50వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ అప్సర్ పాషా, మహమ్మద్ బషీర్, బొట్ల నితిన్ కుమార్, మహమ్మద్ ఫయాజ్, గాజుల మాధవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన మార్గనిర్దేశం చేశారు.



## మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ పత్రిక క్యాంలెండర్ ఆవిష్కరణ



ఆమనగల్లు ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వీయ నియంత్రణ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను పెంచుకోవడానికి పత్రికలు ప్రయత్నించాలన్నారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోనికి తీసుకురావడానికి పత్రిక పాత్ర అభినందనీయం అని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలు సమకాలిన అంశాలతో పత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఉప్పు శ్రీశైలం చుక్కాపూర్ అమరనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ు

## బోధన్‌లో ఇసుక వాహనాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సబ్ కలెక్టర్ వికాస్ మా

తెలంగాణ పత్రిక బోధన మండలం. ఫిబ్రవరి 2.




నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మీటింగ్ హాల్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మన ఇసుక వాహనంపై జిపిఓ పోలీస్ రెవిన్యూ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కలెక్టర్ వికాస్ మహా ఎమ్మార్వో విట్టల్ బోధన్.ఏ సీపీ.శ్రీనివాస్ శ్రీ వెంకటనారాయణ ఇసుక వాహనంపై వివరాలు వివరించారు. మన ఇసుక వాహనాల వినియోగం విధానం ఫిర్యాదుల నమోదు తనిఖీలు నిర్వహించడం వాటిపై అధికారులకు అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమానికి రెవిన్యూ శాఖ సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దోమకొండ ఊర పండుగ



కామారెడ్డి ,ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ ఊరడమ్మ పండుగ.గ్రామ దేవత అయిన ఊరడమ్మ ను పూజించి ,పోతరాజుల విన్యాసాలు,డప్పు చప్పుళ్ళతో ఈ వేడుకను సోమవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో పోతరాజులు విన్యాసం గావు రంగం అంటే కార్యక్రమాల మధ్య అత్యంత రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా గ్రామం చుట్టూ సరి రక్షణ కవచం చల్లుతారు. గ్రామంలోని అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకుంటారు. కర్రతో(దారు శిల్పులు చెక్కినవి) విగ్రహాలను ప్రతిష్టించి,శివశక్తుల పూనకాలు,పోతురాజుల విన్యాసాలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయిపండుగ తర్వాత ఊరందరు ఉమ్మడిగా ఊరవతలకు వనభోజనాలకు వెళ్లడం, ఇళ్లకు తాళాలు వేయడం ఒక అనవాయితీ. బాన్సువాడ, కామారెడ్డి, దోమకొండ,తాండూరు తాడ్వాయి (వరంగల్), కరీంనగర్, మెదక్ వంటి ప్రాంతాల్లో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. కాకతీయ సామ్రాజ్యంలో ఉమ్మడమ్మ పేరుతో ఊరడమ్మ వెలసినట్లు చారిత్రక కథనం. ఈ పండుగ ద్వారా ఊరు వాడ చల్లగా ఉంది ఎలాంటి మహమ్మారి రోగాలు ప్రబలకుండా ఉంటాయని గ్రామీణుల ప్రగాఢ విశ్వాసం. సోమవారం జరిగిన దోమకొండ లోని ఊరడమ్మ పండగ అత్యంత వైభవంగా కుల సంఘాల ప్రతినిధులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్లతో పాటు ఆయా కుల సంఘాల ప్రతినిధులు గ్రామ పెద్దలు అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, మహిళలు చిన్నలు పెద్ద ఎత్తున ప్రాంగణానికి చేరుకొని ఉత్సవాలను ఆనంద భరితంగా తిలకించారు అనంతరం గారు రంగం కార్యక్రమాలు నిర్వహించారు ఒక మహిళ పచ్చికొండపై తడి బట్టలతో నిల్చోని జరగబోయే సంవత్సర కాలంలో గ్రామంలో జరగబోయే కోసం వివరించింది బహుశవాణి విరుద్ధ కోసం మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు.

# పేద ప్రజలకు అండగా ఉంటా

**– పదో వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్**



కామారెడ్డి , ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని పదో వార్డులో ఉన్న పేద ప్రజలకు అండగా నిలుస్తానని దేవునిపల్లి పదో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ తెలిపారు. సోమవారం వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ చేతి గుర్తుకు సంబంధించిన ప్లకార్డుతో ప్రచారం చేపట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఓటర్ల సమస్యలను ఓపికగా తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతాను గెలిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని, ప్రజా సమస్యలపై గళమెత్తే సత్తా తనకు ఉందని తెలిపారు. విద్యాపరంగా బీకాం, బీఈడీ చేసిన తనకు స్థానిక సమస్యలపై అవగాహన ఉందన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. మరొక మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెస్తానని పేర్కొన్నారు. తనకు కౌన్సిలర్ అభ్యర్థిగా కాకుండా కుటుంబ సభ్యురాలిగా చూడాలన్నారు. మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## బోధన్ పట్టణంలో శకర్ నగర్. 22 వార్డు. కాంగ్రెస్ అభ్యర్థిగా రామరాజుకు బి ఫాం.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి. 2.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 22వ వార్డుకు చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామరాజుకు బి ఫాం. అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి బోధన మున్సిపాలిటీలో పోటీలో ఉన్న అభ్యర్థులకు సోమవారం రోజున ఎమ్మెల్యే సోషల్ రెడ్డి చేతుల మీదుగా బి ఫామ్ లు అందజేశారు. 22వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పోటీ చేస్తున్న రామరాజుకు బి ఫామ్ స్వీకరించారు వాటి పూర్తిస్థాయిలో నమ్మకంతో ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల బరువు దిగుతున్నట్లు రామరాజు తెలిపారు.

## మిర్యాలగూడలో నూకల కవిత విస్తృత ప్రచారం



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడలోని 17వ వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి హౌసింగ్ బోర్డు చరిత్రను తిరగరాయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకలు వేణుగోపాల్ రెడ్డి కోరారు సోమవారం 15వ వార్డులు నూకల కవిత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమ్మకమైన నాయకత్వం ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి విద్యావంతురాలు అందుబాటులో ఉండే గుణం ఏ కష్టం వచ్చినా అండగా నిలిచే వ్యక్తిత్వం హౌసింగ్ బోర్డ్ ను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్ది లక్ష్యం ఉందన్నారు మన వార్డు మన భవిష్యత్తు మన కాంగ్రెస్ నినాదంతో ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో మాజీ కౌన్సిలర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాల పై అవగాహన కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సోమవారం రోజున టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయ లక్ష్మి అధ్యక్షతన విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఇన్ఫోసిస్ సౌజన్యంతో ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశ నైపుణ్యాలను పెంచుకోవాలని ఇందుకోసం సద్వినియోగపరచుకోవాలని సూచించారు టాస్క్ అండ్ కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులందరికీ ఇది చక్కటి అవకాశం అని స్కిల్స్ ను ఇంప్రూవ్ చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మ్యాజిక్ బస్సు రిసోర్స్ పర్సన్స్ ప్రవీణ్ మరియు నరేష్ మాట్లాడుతు కృత్రిమ మేధస్సు జీవన నైపుణ్యాలు ఉపాధి నైపుణ్యాలపై అవగాహన కలిపించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, ధర్మపురి, డాక్టర్ ఆది విష్ణు, వాణి,



డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, జగన్నాథం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీ లకు బీ ఫాంలు ఇవ్వాలి

**– బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి విజ్ఞప్తి లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 2:(తెలంగాణ పత్రిక):-

ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంతా వాటా దక్కాలనే కాంగ్రెస్ నినాదాన్ని తూచా తప్పక పాటిస్తూ మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీ లందరికీ బీఫాంలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ చట్టపరంగా రిజర్వేషన్లు బీసీలకు కల్పించకపోతే పార్టీ పరంగా కచ్చితంగా కల్పిస్తామని పదేపదే కాంగ్రెస్ వారు గతంలో చెప్పారు కనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని,పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56శాతం బీఫాంలు బీసీ లకు ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల కంటే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం



సీట్లు కేటాయించామని,పార్టీ పరంగా బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# “పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?”





**– పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?**
**– మిమ్మల్ని ముంచింది ‘కారు’ సర్కారు.. గట్టెక్కించేది ‘హస్తం’ ప్రభుత్వమే!**
**– ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!**

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఏదులాపురం మున్సిపాలిటీ : “పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?” అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు? గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. “నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?” అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.ముంపు కష్టాలకు ‘రిటైనింగ్’ చెక్! “మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా” అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

## 29వ వార్డులో డబ్బికార్ మల్లేష్ గెలుపుకు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే జూలకంటి, యువనేత సిద్ధార్థ





మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు మిత్రపక్షాల ఉమ్మడి అభ్యర్థి డబ్బికార్ మల్లేష్‌కు మద్దతుగా భారీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, యువనేత సిద్ధార్థ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జులకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే సమర్థవంతమైన నాయకుడు డబ్బికార్ మల్లేష్ అని 29వ వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా మా పోరాటం సాగుతోంది, అని ఆయన పేర్కొన్నారు. యువనేత సిద్ధార్థ మాట్లాడుతూ: బంగారుగడ్డ 29వ వార్డు సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థి డబ్బికార్ మల్లేష్ కి ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థి ఘనవిజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ఎల్లప్పుడూ సేవకురాలిగా ఉంటా

- చేతి గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలి..
- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్..
- 10వ వార్డు ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ శ్రేణుల ముమ్మరంగా ప్రచారం..

డోర్నకల్, ఫిబ్రవరి02(తెలంగాణ పత్రిక)



తనకు కౌన్సిలర్ గా ఒక్కసారి అవకాశం ఇవ్వండి సేవకురాలిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ పార్వతీ చిన్నా నాయక్ అన్నారు. సోమవారం ఆమె మరిపెడ మున్సిపాలిటీ లోని 10వ వార్డులోని మరిపెడ ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్వతీ చిన్నా మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతు ందన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ వల్లనే వార్డు అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం,200ల యూనిట్ల ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ సిలిండర్,ఉచిత బస్ ప్రయాణం ప్రవేశపెట్టి మహిళా అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అమృనాయక్ ఇదయ, రామస్వామి, చంద్రయ్య, ఆటో రాములు, యూత్ అధ్యక్షులు రంజిత్, గుగులోత్ మోహన్, ఇస్లావత్ రమేష్, సందీప్, శ్రీకాంత్,బానోత్ నరేష్,గూగులోత్ బాధ, బానోత్ మల్సూర్,బానోతు ఏరియా,బానోతు సుక్య, భూక్య నాగ,ఎస్సీ కాలనీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గంలో ఏకతాటి పైకి కాంగ్రెస్ శ్రేణులు

- కౌన్సిలర్ అభ్యర్థులకు బి పారాలు అందజేసిన టిపిసిసి

కామారెడ్డి, ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవు.. అందరం కలిసికట్టుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తాంఅని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా అభ్యర్థులకు బీ-ఫామ్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది.

**సమన్వయంతోనే గెలుపు సాధ్యం:**

కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ కేడర్ మధ్య పూర్తి సమన్వయం ఉందని, వర్గ పోరుకు తావులేకుండా అందరూ ఏకతాటిపైకి రావడం శుభపరిణామమని నేతలు పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో 'సమన్వయమే మంత్రం'గా ముందుకు సాగి అన్ని వార్డుల్లో జయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ముఖ్య నేతల సమక్షంలో బీ-ఫామ్‌ల పంపిణీ:**

మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ అజారుద్దీన్,గారు డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల బీ-ఫామ్‌లు అందజేశారు.

**జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యం గాపిలుపు:**

కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలి రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో ఎల్లమ్మమల్లన్న కళ్యాణోత్సవం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బౌరంపేట్‌లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, మల్లన్న స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన రేణుక ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు మల్లన్న స్వామి ఆశీస్సులు, దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పద్మా రెడ్డి, వెంకటేష్ యాదవ్, యాదవ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బల్వంత్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కూన రఘు, ప్రభాకర్ రెడ్డి, జైరాం తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్1లో రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కాలంలో పద్మానగర్ ఫేజ్1 కాలనీని మౌలిక వసతుల పరంగా ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు నిరంతరం సహకరిస్తూ, అవసరమైన కొత్త పనులను తమ దృష్టికి తీసుకువస్తుండటం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్సై ఏ. వినోద్ కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయసింహారెడ్డి, కాసింపిరా తదితరులతో పాటు కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల సంస్థ లో సభ్యుల చేరికలు జోరు

కామారెడ్డి, ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయినరైతు ఉత్పత్తి దారుల సంస్థలో గత నెల రోజులుగా 200 పైగా రైతులు సభ్యులుగా చేరడం జరిగిందని సొసైటీ కార్యదర్శి పన్యాల బాల్రెడ్డి తెలిపారు. సోమవారంపన్యాల ముత్యంరెడ్డి వారి తల్లి పన్యాల సిద్ధమ్మ పోతుల రాజిరెడ్డి వీరి భార్య అగు శ్రీమతి పోతుల స్వప్న చింతల రాజేష్ కుమార్ బుడపుంటి సతీష్ చిట్యాల రవీందర్ రెడ్డి , బోరెడ్డి ముత్యంరెడ్డి బోరెడ్ రాజేందర్ రెడ్డి దోమకొండ మాందాపూర్ అనుపాటి జయపాల్ రెడ్డి. అనుపాటి జనార్దన్ రెడ్డి వీరందరూ ఈరోజు రైతు ఉత్పత్తిదారి సంస్థ సభ్యత్వం తీసుకొనైనది వీ రందరికి సంఘం వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రిగా ఘనంగా స్వాగతం పలికిన గడ్డం శేఖర్ యాదవ్.



రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 02 తెలంగాణ పత్రిక.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దవోస్ పర్యటన అనంతరం శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం నాడు తెల్లవారు జామున చేరుకోగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు శంషాబాద్ విమానాశ్రయంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్కుడ గ్రామ సర్పంచ్ శ్రీ గడ్డం శేఖర్ యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ముఖ్యమంత్రి కృషిని ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2:

నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడతాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేస్1లో సుమారు రూ.4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వారి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలనీ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన సంక్షేమ సంఘం సభ్యులను ఆయన అభినందించారు. సీసీ కెమెరాల ద్వారా కాలనీ మొత్తం నిఘా నీడలో ఉండి, నేరాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. కాలనీ అభివృద్ధి వేగవంతం కావాలంటే సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు మద్దతుగా నిలబడి ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, ఎస్సై ఏ. వినోద్ కుమార్, వాటర్ వర్క్స్ ఏఈ రవి, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, కోశాధికారి ప్రసాద్ రావు, సలహాదారులు ముత్యాలు, శివనాగిరెడ్డి, జయసింహారెడ్డి, కాసింపిరా తదితరులతో పాటు కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణకు ప్రతీక సంప్రదాయంగా జరుపుకునే జాతరలు

– ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి మల్లన్న జాతర కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రేణుకా ఎల్లమ్మ తల్లి, మల్లన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇటువంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యస్.వి. సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, మహిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యావంతులకు అవకాశం ఇద్దాం అభివృద్ధి వైపు అడుగులు వేదం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02/02/26

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 17వ వార్డు అభ్యర్థి వీ గాయత్రి 7 వార్డు అభ్యర్థి వీ పవిత్ర 8 వార్డు అభ్యర్థి ఠాగూర్ తిమ్మప్ప కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి జోరు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు అయిజ మున్సిపాలిటీలో అంబ భవాని టెంపుల్ లో స్వామివారి దర్శించుకుని గడప గడపకు అభివృద్ధి పథకాల గురించి తెలియజేస్తున్నారు న్యూ బస్టాండ్ ఏరియా తెలంగాణ చౌరస్తా చౌరస్తా చిరు వ్యాపారస్తులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ కృష్ణ, చిన్న తాండ్రపాడు సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు కురువ విరేష్, రఘుగౌడ్ ,మేఘనాథ్ గౌడ్ బద్రి ఆచారి ,చిలుకరాముడు,మాజీ కౌన్సిలర్ వెంకటేష్, వీరయ్య చారి చాకలి రమేష్ 14 వ వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు

## 4 నుండి నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు

ముధోల్:02ఫిబ్రవరి(తెలంగాణ ఎక్స్ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ నెల 4,5 తేదీల్లో నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో లవ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ముధోల్ నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో ఇటీవలే జరిగిన మండల స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఈ పోటీల్లో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. 4న కబడ్డీ ,వాలీబాల్ చెస్ ,బ్యాడ్మింటన్,5న ఖో ఖో,ఫుట్ బాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.క్రీడాకారులు నిర్ణీత సమయంలో హాజరై క్రమశిక్షణ పాటిస్తూ పోటీల్లో పాల్గొనాలని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## ఘనంగా గంగమ్మ దేవి జాతర

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 2:(తెలంగాణ పత్రిక):–



ఈరోజు వేములపల్లి గంగమ్మ దేవి జాతర ఘనంగా నిర్వహించారు, అమ్మ వారి దయవల్ల నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ యొక్క జాతరలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,గంగుల అంజలీ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీపీఎంసీ, కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్, వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్,మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంగమ్ గౌరవ అధ్యక్షులు చింతల చెరువు లింగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్, బోర మారయ్య యాదవ్, కేపీ రాజు యాదవ్, సురేష్ యాదవ్, గంగుల వెంకన్న యాదవ్, మన్నెం కోటి యాదవ్.. తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరు

సంగారెడ్డి ఫిబ్రవరి 02 (తెలంగాణ పత్రిక) న్యూస్



ఈరోజు సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ ఎన్నిక లో భాగంగా 27వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నక్క మంజులత నాగరాజు గౌడ్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.శ్రీప్రచారంలో భాగంగా నక్క మంజులత నాగరాజ్ గౌడ్ అభివృద్ధి పనులను తెలియజేస్తూ మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నక్క మంజులత నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ 25 నెలలు గడిచిన 6 గ్యారంటీలు ఇవ్వలేకపోయినా కాంగ్రెస్ పార్టీ, ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి,అధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. పెద్ద సంఖ్యలో కాలనీవాసులు, జోరుగా ప్రచారం చేశారు. 6 గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం పని చేస్తుందని ఆయన ప్రశ్నించారు. 420 గ్యారెంటీలు చేసి 420 అయినటువంటి సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించడం జరిగినది ప్రజలందరూ బ్రహ్మరథం పడుతూ నక్క నాగరాజు గౌడ్కు ఓటు వేస్తామని తెలపడం జరిగినది. ఇలవేల అందుబాటులో ఉంటూ మా పనులన్నీ ఆయన్ని చేసిపెడుతున్నారని ప్రజలందరూ కోరుకున్నారు. ఇలాంటి అప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కష్టపడే వ్యక్తిని గెలిపించడం మానవత్వం అని ప్రజలు తెలిపారు. 27వ వార్డు కౌన్సిలర్ గా నిలబడుతున్నటువంటి నక్క మంజులత నాగరాజు గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి నిలబడినందున అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన తెలపడం జరిగినది.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా నుపట్టుకున్న కామారెడ్డి పోలీసులు

– కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,ఫిబ్రవరి 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తాళాలు వేసిన ఇళ్లు, షట్టర్లను టార్గెట్ చేస్తూ చోరీ పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కామారెడ్డిపోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర సోమవారంవివరాలు వెల్లడించారు. తాళాలు వేసిన ఇళ్లు, షట్టర్లను టార్గెట్ చేస్తూ చోరీ పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. గతనెల 2వ తేదీన అశోక్ నగర్ కాలనీలో జరిగిన చోరీకి సంబంధించి బాధితుడు మాలోత్ బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో నెల్లూరు జిల్లా వేదాయ పాలెంకు చెందిన చిల్లకూరి కృష్ణారెడ్డి అలియాస్ చండి కృష్ణను పోలీసులు గతనెల 9న అరెస్ట్ చేశారు. ఈ కేసులో తప్పించుకుని తిరుగుతున్న మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన మూడవత్ అంజియా, యప్రల్కు చెందిన సత్యనారాయణ (దొంగసొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి)లను సిరిసిల్ల బైపాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

# కన్నీటి కష్టాలకు అండగా అల్లం బాలకిషోర్ రెడ్డి

పరకాల/గీసుకొండ/ఫిబ్రవరి 02,



గీసుకొండ మండలం మనుగొండ గ్రామంలో విషాదం నెలకొంది. అనారోగ్యంతో మృతి చెందిన మట్టేవాడ రవి కుటుంబం కడు పేదరికంతో, కనీసం అంత్యక్రియలు కూడా నిర్వహించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తరుణంలో.. ఆ నిరుపేద కుటుంబానికి ఆశాదీపంగా నిలిచారు ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశూరుడు అల్లం బాలకిషోర్ రెడ్డి. ఒక నిండు ప్రాణం అకస్మాత్తుగా ఆగిపోవడం ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. కనీసం అంత్యక్రియలకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేని దుస్థితిలో, “కష్టం అంటే నేనున్నాను“ అంటూ అల్లం బాలకిషోర్ రెడ్డి పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. వారి గొప్ప ఉదారతతో, తక్షణ సహాయంగా ₹10,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. అల్లం బాలకిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు, మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రవణ్ నేరుగా మృతుని ఇంటికి వెళ్లి, రవి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాలకిషోర్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని వారికి అందజేసి.. ఈ కష్టకాలంలోనే కాదు, భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని కొండంత భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,ఉప సర్పంచ్ సామ్రాజ్యం శంకర్, వార్డు సభ్యులు రజినీకాంత్, ఉదయ్, చిరంజీవి, మాజీ సర్పంచ్ కనకయ్య, వికాస్,రాంబాబు,రాజ్ కుమార్, బొంద్యాలు,పరమేష్,కమలాకర్,సురేష్, సుధాకర్,అశోక్,రవి,రాజు,మల్లేష్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.మానవత్వంతో స్పందించిన బాలకిషోర్ రెడ్డి కి గ్రామస్తుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు!

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

– రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక



మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిప్పంటించుకుని యువకుడు ఆత్మ హత్యయత్నం

మామడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 2 తెలంగాణ పత్రిక



నిర్మల్ జిల్లా మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామానికి చెందిన సంతోష్ అనే యువకుడు వయసు 23 సోమవారం తాను నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు తన సొంత ఇంటిలో డోర్ కు గొల్లెం పెట్టుకుని తన శరీరానికి నిప్పండించుకున్నాడు తన శరీరం అప్పటికే 90 శాతం వరకు కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు వెంటనే 108 కాల్ చేయగా 108 సిబ్బంది వెంటనే స్పందించి రావడం జరిగింది 108 ఈఎంటి శేఖర్ పైలెట్ ఆంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసి నిర్మల్ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సిందిగా ఉంది.

# టాటా టిప్పర్‌ను వెనుక నుంచి ఢీకొన్న అశోక్ లేలాండ్ ట్రాలీ

- ఒకరు మృతిఢ ఇద్దరికి గాయాలు

ఆత్మకూర్, ఫిబ్రవరి 02, (తెలంగాణ పత్రిక):

ములుగు నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న రెండు వాహనాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారండ నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి గ్రామం కు చెందిన బోడా శేఖర్ (28), డ్రైవర్ ,ప్రమాదంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో నల్గొండ జిల్లా నార్కట్పల్లి కి చెందిన బుర్ర శివ, జిల్లా ప్రవీణ్ లు గాయపడ్డారు. ప్రమాద సమయంలో వాహనం ముందు భాగంలో డ్రైవర్‌తో పాటు మృతి చెందిన బోడా శేఖర్ కూర్చుండగా, వెనుక భాగంలో జిల్లా ప్రవీణ్ సహా మొత్తం ఐదుగురు ప్రయాణిస్తున్నారు. మిగతా ప్రయాణికుల వివరాలు ప్రస్తుతం తెలియరాలేదు. ములుగు నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న



టాటా టిప్పర్ లారీని, అదే దిశగా వెనుక నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ ట్రాలీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న స్థానిక సీఐ సంతోష్ ఎస్ఐ తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భర్త మిస్సింగ్ పై భార్య పిర్యాదు

- ఎఫ్ఐఆర్ నమోదు చేసి ధర్యాప్తు చేపట్టినా జహీరాబాద్ పోలీసులు

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) ఫిబ్రవరి 02,

బంట్వారం మండలం తోరమామిడి గ్రామానికి చెందిన మంగలి జనార్ధన్ అనే వ్యక్తి కూలి పని నిమిత్తం జహీరాబాద్ లోని శాంతినగర్ లో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు.కూలి పని చేసుకొంటూ,సోమవారం ఉదయం సొంత గ్రామం ఐన తోరమామిడికి వెళ్తున్నాను అని తన భార్య మంజుల తో చెప్పి వెళ్ళాడు. ఆ మరుసటి రోజు అతనికి ఫోన్ చేయగా ఆయన ఫోన్ కలవకపోవడం వల్ల తన అత్తమ్మ అగు శాంతమ్మ కి ఫోన్ చేసి అడుగగా రాలేదు అని తెలిపింది.చుట్టూ ప్రక్క గ్రామాల బంధుమిత్రులకు ఫోన్ చేసి అడుగగా అతని ఆచూకీ తెలియలేదు.అనంతరం తన ఆచూకీ కోసం జనార్ధన్ భార్య మంజుల ఈ విషయం పై జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన భర్త ఆచూకీ తెలియడం లేదని పోలీసులకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. మరియు అతను గత 8నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు అని కుటుంబ సభ్యులు పోలీసులతో తెలియ చేసారు. అనంతరం జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు వారి కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టం అని తెలియచేసారు.



# చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ భారీ షాక్

- బిజెపిలో చేరిన గంజి వెంకటేశం
- వేగంగా మారుతున్న చండూరు రాజకీయ సమీకరణాలు
- 9వ వార్డు బిజెపి అభ్యర్థిగా: గంజి దుర్గ వెంకటేశం

చండూరు తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 2 ఫిబ్రవరి

చండూరు మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, 9వ వార్డు అభ్యర్థి గంజి దుర్గవెంకటేశం కాంగ్రెస్ పార్టీని వీడి సోమవారం సాయంత్రం బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలోబిజెపి పార్టీలో చేరారు, వారితోపాటు 9వ వార్డు చెందిన పలువురులు చేరడం జరిగింది. గంజి దుర్గ వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి, బీఫామ్ రాకపోవడంతోకాంగ్రెస్ పార్టీని వీడి, బిజెపి పార్టీ సింబల్ పై 9వ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లుగంజి దుర్గ వెంకటేశం తెలిపారు గంజి దుర్గ వెంకటేశం బిజెపిలో చేరడం ద్వారా తొమ్మిదో వార్డులో త్రిముక పోరు గా మారింది, యువతలో బలమైన నాయకుడుగా, కాలనీ వాసులతో సంబంధాలు కలిగి ఉండడం, తన సామాజిక వర్గ బలం తనకు



అండగా ఉండడం, స్థానికుడిగా కాలనీ సమస్యలు తెలిసి ఉండడం, గత కొంతకాలం నుంచి కాలనీ వాసులకు సహాయ సహకారాలు అందించడం తనకు కలిసొచ్చే అంశం.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- నోడల్ అధికారులకు పలు సూచనలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 02, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సర్వీస్ ఓటర్లు, పీడీ ఓటర్లు, పోలింగ్ రోజు విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిరిసిల్ల, వేములవాడలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ పై అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్ పై ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఎవరికి ఇవ్వచు.. దానికి ఏ ఏ ఫామ్ లు ఇవ్వాలి.. మున్సిపాలిటీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్, సిబ్బంది, పోలీసుల పహరా తదితర అంశాలపై సూచనలు చేశారు. అనంతరం ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణ తదితర అంశాలపై ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్



కమిషనర్లకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, లక్ష్మీరాజం, జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల చెక్ పోస్ట్ వద్ద భారీగా నగదు సీజ్

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక వ్యక్తి నుంచి రూ .1.30 లక్షల స్వాధీనం

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 02 సిరిసిల్ల .

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికల నిబంధనల అమలు కోసం చేపట్టిన కఠిన తనిఖీల్లో భాగంగా సిరిసిల్ల సమీపంలోని తంగళ్లపల్లి బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) చెక్‌పోస్ట్‌లో భారీగా నగదు పట్టుబడింది.సోమవారం ఉదయం సుమారు 11.46 గంటల సమయంలో చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖా 40 చీ 4315 నంబర్ గల కారును పోలీసులు ఆపారు. కారును క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఎలాంటి సరైన పత్రాలు లేకుండా రూ.1,30,000/- (లక్షాముప్పైవేలరూపాయలు)నగదు లభ్యమైంది.కారు డ్రైవర్. యజమానిని కర్ణాటక రాష్ట్రం జయప్పనల్లి గ్రామానికి చెందిన మోహిత్ కుమార్‌దీగా(తండ్రి: సుబ్బరామిరెడ్డి)గా పోలీసులు గుర్తించారు. ఈ నగదుతో జగిత్యాల జిల్లా పోరండ్ల గ్రామానికి వెళ్తున్నట్లు నిందితుడు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.ఎన్నికల నిబంధనల ప్రకారం సరైన ఆధారాలు



చూపించలేకపోవడంతో, ఎస్ఎస్ బృంద ఇన్‌చార్జ్ శ్రీకాంత్, పంచుల సమక్షంలో ఆ నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఖ. కృష్ణ తెలిపారు. నగదు ఎక్కడి నుంచి వచ్చింది? ఏ ఉద్దేశంతో తరలిస్తున్నారు? అనే అంశాలపై తదుపరి విచారణ కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో భారీ మొత్తంలో నగదు తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు అందిస్తున్న ప్రతిభ పురస్కారం అవార్డు ను ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తున్న పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02/02/26

జెడ్పీ మాజీ చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఈ సందర్భంగా సరితమ్మ గారు మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన ప్రతిభ పురస్కారం అవార్డు స్కీమ్ బ్రోచర్ ను ఆమె విడుదల చేశారు... మరియు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు...విద్యార్థుల కోసం ప్రతిభ పురస్కారం అవార్డు లాంటి ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు యాజమాన్యాని సరితమ్మ గారు అభినందించారు..

## అయిజ మున్సిపాలిటీలో కారుగుర్తు జోరుగా సాగుతున్న గడప గడపకు




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)02/02/26

బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు బలపరిచిన 7.వవార్డు అభ్యర్థి బి.సరోజమ్మ ఎ/శీ పెద్దయ్యతో గత ప్రభుత్వం పది సంవత్సరాలు చేసినా అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ వార్డులలో ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

# ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 2 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలోని విషాద సంఘటన చోటు చేసుకుంది. ఏదుట్ల శీను అనే రైతు పొలం కరియాట చేసి ఒడ్డు ఎక్కే క్రమంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీరం వారి తమ్ముడు తిరుపతయ్య పొలం దున్నడానికి వచ్చిన ఈ రైతుకు అనుకోని సంఘటన చోటుచేసుకుంది. భార్య పిల్లలు కన్నీరు మున్నారయ్యారు గ్రామ ప్రజలంతా ఈ సంఘటన స్థలానికి బార్లు తీశారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన సిరిసిల్ల అథ్లెట్ కడారి అశోక్.

- మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో సిరిసిల్ల క్రీడాకారుడి హవా.

తెలంగాణ పత్రిక జనవరి 02



రాజన్న సిరిసిల్ల జిల్లా వాసి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన అథ్లెట్ కడారి అశోక్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 2న రాజస్థాన్ లోని అజ్మీర్ లో నిర్వహించిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన, మూడు కాంస్య పతకాలను సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.10 కిలో మీటర్ల రేసులో, హై జంప్, లాంగ్ జంప్ విభాగాల్లో కాంస్య పతకాలు సాధించిన అశోక్ కుమార్‌ను సిరిసిల్ల జిల్లాకు చెందిన క్రీడాభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, మాజీ ఐజీ (పంజాబ్ పోలీస్), ఎన్ఎంఏఏ అధ్యక్షుడు సురేష్ కుమార్ శర్మ, మాజీ డీఐజీ రాకేష్ జోషి తదితరులు అథ్లెట్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, కోచ్‌లు, ఆర్ఆర్‌కే స్టడీ సర్కిల్ ప్రతినిధులు పాల్గొని అభినందనలు తెలిపారు. జిల్లాలోని యువత క్రీడల్లో ముందుకు రావాలని వక్తలు ఆకాంక్షించారు..